# VERSES OF VEMANA

IN THE TELUGU ORIGINAL WITH ENGLISH VERSION

C. P. BROWN

# వేమన జ్ఞానమార్గ పద్యములు

సి. పి. బ్రౌన్

# వేమన పద్యములు.

THE VERSES
OF

# VEMANA

MORAL, RELIGIOUS, AND SATIRICAL


Translated
By CHARLES PHILIP BROWN
OF THE MADRAS CIVIL SERVICE.



MADRAS :
V. RAMASWAMY SASTRULU & SONS.

1911

Audi Saraswaty Nilaya Press,
Tandaiyarpet, Madras.

# వేమన పద్యములు.

## THE VERSES OF VEMANA

## TRANSLATION

# PREFACE

WHEN commencing the study of a language, we are naturally led to enquire for works popular among the natives themselves, but composed in a style easy enough to be comprehended without difficulty by a foreigner. Such an enquiry in the year 1824 regarding Telugu made me acquainted with the verses collected in the present volume. Several manuscripts of VEMA, or VEMANA, (for both names are used) were put into my hands, which I perused and translated in such hours of leisure as my public employments allowed. They proved to be full of errors of every kind, in orthography, metre, and meaning ; no two copies followed the same arrangement, and they varied in extent from two to eight hundred epigrams. After collecting such copies as were to be found at Masulipatam where I was then stationed, I gradually procured others from Vizagapatam, Nellore, Guntoor, Cuddapah, and Madras. I then caused an index to be drawn up, wherein nine columns exhibited the places at which the verses appeared in as many manuscripts, which I thus was enabled to collate. The number of stanzas I found amounted to about 2,500 ; a comparison, however, showed that the total was little more than 2000.

It next became necessary to reduce the verses to some regular arrangement. Each transcriber had evidently selected such as he preferred, and no order was any where preserved. I at length formed the whole into five tolerably consistent divisions– religious, moral, satirical, mystic, and miscellaneous. The two last of these form more than half the work, but are omitted in the present volume because devoid of interest and utility. The student will perhaps find the second and third chapters easier than the first, which may, therefore, be read afterwards.

A system of obscure and unprofitable doctrines regarding mysticism in much studied among the Telugus ; in such reveries VEMANA has indulged at great length, and there his meaning is often doubtful. Of such verses I have retained only a few of the easiest. Among the satirical epigrams I have omitted several wherein railing was substituted for just remarks; and should perhaps have excluded yet more, but that I observed these to be remarkably popular among the Telugus.

A few others are left out as more properly belonging to the collections known by the names of BHASCARA and SUMATI, while some were rejected as being riddles attributed not to Vemana but an epigrammatist named TIRUMALESA.

A miscellaneous collection of unconnected verses, like the present, is generally denominated a satacam, which answers to the Garlands or Centuries composed by English poets in old days; being a series of verses which are similar in metre, subject, and chorus. These are generally numbered in separate hundreds, but it appeared unnecessary to retain either that arrangement, or that title, in the present volume, which more nearly resembles the Anthologies collected in Greek and Latin literature.

It is not easy to ascertain any thing regarding the history of Vemana, which is the personal name of the author, and sometimes occurs, though rarely, among the Telugus of the present day. His family name he never discloses, and I hence imagine him to have been a Zangam: the sect of Sudras known by this name are seceders from the common religion ; they Worship Siva alone, and, on embracing the Zangam sect, they give up their family appellation, and are then usually called by the name of the sect alone. Their creed also corresponds with that taught by Vemana, and this is the only one not satirized by him.

Of his birth–place and circumstances very slight traditions have been preserved. He was by birth a capu or farmer. Some assert that he belonged to the family of Ana Vema Reddi, a chief in the candanul (or Curnool) country ; and the brother of the poet is said to have commanded the fort of Gandicota. Some believe him to have been a native of Crishtipad in Candanul; others, of Inaconda in Guntoor : and I have also heard it said, that he was born at Chitwel in the Cuddapa district; but I have had opportunities of enquiring at all these places, and have after all gained no information whatever. Yet his dialect in a few passages renders it probable that Vemana was a native of the south–western parts of Telingana, where these towns are situated : and it is believed that he lived about the beginning of the seventeenth century of our era.

This author is in Telugu literature what Lucian is in Greek – a familiar writer, useful to a beginner, though neither poetical nor classical. Very different indeed from the numerous refined compositions that adorn the language, yet far more profitable to those who do not as yet attempt higher branches of reading. The terse and condensed style used in the proverbs and maxims of all languages, cannot be expected to exemplify every form of the verb or every intricacy of syntax. For these the reader must resort to compositions more polished and more diversified.

## NOTE.

Most of the verses in this author are, like the first twenty, composed in the Ataveladi metre, and have one uniform chorus;

Viswad abhi rama vinara Vema,

the first syllable of which, (వి.) placed at the end of such verses, denotes the repetition. For "Viswad abhi" some copies have "viswat abhi" and others "viswat obhi." The import of the chorus is obscure, but the sense of each verse is complete without it. Some believe that the "Vema" so addressed, was the elder brother of the moralist.

The notes and the indexes will, I hope, furnish every information required by the reader.

## VARIOUS READINGS.

I. 20 line 3, నెట్టివారికైన పుట్టవో యాశలు?
II. 101 line 1, యుబుసు పోవకనైన.

Most of the manuscripts of this author commence with one of the following verses, which belong rather to the mystic chapter.

క. శివ కవులకు నవ కవులకు,
శివ భక్తికి తత్వ మునకు, చింతామణికిన్,
శివ లోక ప్రమథులకును,
శివునకు గురువునకు శరణు సేయర వేమా.

తే. శ్రీకరంబుగ వేమన జెప్పి నట్టి
పద్యముల నెవ్వడే నియు పఠన సేయు
న'ట్టి పురుషుడు, మన మునని' ట్టిద' నుచు
జెప్పరా న ట్టి వస్తువు జేరు వేమ.

To the auspicious Bards, to the Nine Poets, to the Siva creeed, to his Essence, to the boon – granting gem, to those who attend in thi presense of Siva, to the God himself, and to thy teacher – pray for aid, O Vema!

Whoever shall study the verses composed by the propitious Vemana, that man shall attain to That Object which is in its nature indescribable.

# ప్రథమ భాగము.

వేమననగ యోగి వెలసె లోకములోన;
పూజలిడుఁడు, పుణ్య – పురుషులార;
పూజలిడిన యంత, భుక్తి ముక్తుల నిచ్చు
విశ్వదాభిరామ వినర వేమ. 1

పలుకుమన్ననేల పలుకక యున్నావు;
పలుకుమయ్య, నాతో ప్రబలముగను;
పలుకుమయ్య! నీదు పలుకు నేనెరిగెద. వి. 2

ఆత్మ – శుద్ధి లేని యాచారమది యేల ?
భాండ – శుద్ధి లేని పాకమేల ?
చిత్త – శుద్ధి లేని శివ పూజలేలరా ? వి. 3

నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు;
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల?
చదువఁ పద్యమరయఁ జాలదాయొక్కటి ? వి. 4

నిన్ను జూచెనేని తన్ను తా మరచును;
తన్ను జూచెనేని నిన్ను మరచు ;
నేవిధమున జనుఁడు నెరుగు, నిన్నును దన్ను? వి. 5

మురియు వాడెవండు? మురియనిదెవ్వండు?
పాటు జేసి చూడబట్ట బయలు ;
సొరిది జల – ఘటమున సూర్యుని – చందంబు. వి. 6

గాజు కుప్పె లోన కడగుచు దీపంబు
యెట్టులుండు, జ్ఞానమట్టులుండు
తెలిసినట్టి వారి దేహంబులందుల. వి. 7

కల్ల – గురుడు గట్టు, నెల్ల కర్మంబుల;
మధ్య – గురుడు గట్టు, మంత్ర – చయము;
ఉత్తముండు కట్టు, యోగ – సామ్రాజ్యంబు. వి. 8

పెట్టి పొయ్య లేని వట్టి నరులు భూమి;
పుట్టనేమి? వారు గిట్ట నేమి?
పుట్టలోన చెదలు పుట్టదా గిట్టదా ? వి. 9

తాము గన్న – వారు తము గన్న – వారును
చచ్చు టెల్ల, తమకు సాక్షి గాదె?
బ్రతుకుటెల్ల తమకు బ్రహ్మ – కల్పంబులా ? వి. 10

ఎరుక మాలు వాడు యేమేమి చదివిన ;
చదివినంత సేపు సద్గుణి యగు ;
కదసి తామరందు కప్ప గూర్చున్నట్లు. వి. 11

కూటికినెడ బాసి కూర్చిన మనుజుఁడు ;
వెలదుల గనుగొన్న వెతల జిక్కు ;
చెలఁగి యగ్ని చూచు శలభంబు చాడ్పున. వి. 12

కసువు బసికిఁజేసె, గాలి ఫణికి జేసె ;
మన్నెరలకు జేసె, మరవకెట్లు ;
కుంభిని బనులకును కూడ ట్లు చేసెరా ? వి. 13

ఎవ్వరి గుణములును యేమన్న మానవు ;
చక్కజేయ రాదు, కుక్కతోక ;
గడుసురాలు మగని గంప బెట్టమ్మురా. వి. 14

వేరు – పురుగు చేరి, వృక్షంబు జెరుచును ;
చీడ – పురుగు చేరి, చెట్టుఁ జెరుచు ;
కుత్సితుండు చేరి, గుణవంతుఁ జెరుచురా. వి. 15

ఉప్పు కప్పురంబు నొ క్కపోలికెనుండు ;
చూడఁ జూడ రుచుల జాడ వేరు;
పురుషులందు పుణ్య – పురుషులు వేరయా. వి. 16

జీవి పోక ముందె జీవ – వస్తువులి చ్చి,
జీవి నిలుప వలయు జీవనముగ ;
జీవి తొలఁగు వెనక జీవ – వస్తువులే ల ? వి. 17

కల్ల నిజము రెండు కర – కంఠుఁడెరుగును,
నీరు పల్లమెరుగు నిజముగాను :
తనయుని జననంబు తల్లిఁదానెరుగును. వి. 18

అంగమెల్ల వదలి, యటు దంతములు నూడి,
తనువు ముదిమిచేత దరుచు వడక ;
ముప్పు – తిప్పల బడి మోహంబు విడువడు. వి. 19

ఆడు వారి గన్న నర్థంబు పొడ గన్న ;
సారమైన రుచుల చవులు గన్న ;
యయ్యగాండ్లకైననాశలు బుట్టవా ? వి. 20

అనువు గాని చోటనధికులమ నరాదు ;
కొంచెముండుటెల్ల కొదువ గాదు ;
కొండ యద్దమందు కొంచమైయుండదా ? వి. 21

తన – మది కపటము గలిగిన ;
తనవలెనే కపటముండు, తగ జీవులకున్

తన – మది కపటము విడిచిన ;
తనకెవ్వడు కపటి లేడు, ధరలో వేమా ! 22

చేంప దగిన యట్టి శత్రుడు తన – చేత
జిక్కెనేని కీడు సేయ రాదు.
పొసగ మేలు జేసి పొమ్మనుటేచావు ! వి. 23

తామసించి సేయ తగదెట్టికార్యంబు :
వేగిరింపనదియు విషమమగును –
పచ్చి – కాయ దెచ్చిపడ – వేయఫలమౌనె? వి. 24

నీళ్ల లోన నోడ నిగిడి తిన్నగ బ్రాకు;
బైట మూరెడైనబ్రాక లేదు :
నెలవు దప్పు చోట నేర్పరి కొర గాడు ! వి. 25

నీళ్ల లోన మొసలి నిగిడి యేనుఁగుఁ బట్టు;
బైట కుక్క చేత భంగ పడును;
స్థాన – బలిమి గానితన – బల్మి కాదయా ; వి. 26

కులము లో నొకండు గుణవంతుడుండెనా ?
కులము వెలయు, వాని గుణముచేత.
వెలయు వనము లోన మలయ – జంబున్నట్లు. వి. 27

పంది పిల్లలీను, పదియునైదింటిని ;
కుంజరంబు యీను, కొదమనొకటి.
యుత్తమ – పురుషుండు యొక్కడు జాలడా ? వి. 28

ఎరుఁగు వాని దెలుపనెవ్వడైననుఁ జాలు ;
నొ'రుల వశము గాదు వోగు దెల్ప;
యేటి వంక దీర్ప నెవ్వరి తరమయా ? వి. 29

అల్పుఁడె'పుడు బల్కు నాడంబరము గాను,
సజ్జనుండు బలుకు, చల్ల గాను.
కంచు మోగినట్లు కనకంబు మోగునా ? వి. 30

ఓగు నోగు మెచ్చు నొనరంగనజ్ఞాని
భావమిచ్చ, మెచ్చు పరమ లుబ్ధు :
పంది బురద మెచ్చు, పన్నీరు మెచ్చునా ? వి. 31

గంగ పారుచుండు, కదలని గతి తోడ ;
మురికి బారుచుండు, మ్రోఁత తోడ ;
దాతయోర్చినట్ల ధముడోర్వఁగా లేడు. వి. 32

కాని – వాని చేత కాసు వీసములిచ్చి
వెంటఁ దిరుగుటెల్ల వెర్రితనము :
పిల్లి బట్ట కోడి పిలిచిన పలుకునా ? వి. 33

పిసిని – వాని యింట పీనుఁగు వెడలిన,
కట్ట – కోలలకును కాసులిచ్చి ;
వెచ్చమాయెనంచు వెక్కి – వెక్కేడ్చురా. వి. 34

కష్ట – లోభి వాని కలిమికినాసించి,
బడుగు – వాఁడు దిరుగు పరిణమించు ;
తగరు వెంట నక్క దగిలిన చందంబు. వి. 35

లోభి – వానిఁ జంప లోకంబు లోపల
మందు వలదు; వేరె మతము గలదు :
పైకమ'డుగ, చాల భగ్గున పడి చచ్చు. వి. 36

మాటలెల్ల కల్ల, మనసెల్ల దొంగర్కె
మే;టి ప్రాణమింకనేటి బ్రతుకు?
మాట సత్యమై – తె మరి శతా – యుష్యంబు. వి. 37

కలిమి నాఁడు నరుఁడు కానఁడు మదమున ;
లేమి నాఁడు మొదలె లేదు పెట్ట :
కలిమి లేమి లేని కాలంబు గలుగునా ? వి. 38.

కనియు గాన లేడు కదలింపడానోరు :
వినియు వినగ లేడు విస్మయమున ;
సంపద గల వాడు సన్నిపాతకమది. వి. 39

తీర్పనార్ప లేని తీర్పరి – తనమేల ?
కూర్ప విప్ప లేప నేర్పరేల?
పెట్టి పొయ్య లేని వట్టి బీరములేల ? వి. 40

తాను గుడువ లేక, తగ వేది యాప్తుల
జేరనివ్వడ', ట్టి చెనటిగోవు ;
చేని లోన బొమ్మ జేసి కట్టిన యట్లు. వి. 41

పూర్వ – జన్మమందు పుణ్యంబు సేయని
పాపి ధనము కాశ పడుట యెల్ల
విత్త మరచి కోయ వెదకిన చందంబు. వి. 42

చమురు గలుగు దివ్వె సరవితో మండును;
చమురు లేని దివ్వె సమసి పోవు;
తనువు తీరెనే'ని తలపు తోడనె తీరు. వి. 43

భూపతి – కృప నమ్మి భూమి జెరుచు వాడు,
ప్రజల యుసురు దాకి పడును పిదప;
యెగర వేయ బంతి యెందాక నిల్చురా. వి. 44

పాపమ'నగ వేరె పరదేశమున లేదు
తనదు కర్మములను దగిలియుండు;

కర్మ – తంత్రి గాక, గనుకని యుంటొ'ప్పు. వి. 45

నక్క – వినయములను నయగారములు బల్కి
కుడువకెల్ల – ధనము కూడ బెట్టు
కొక్కు – బోను – వాత కూడు చల్లిన రీతి. వి. 46

వెళ్లి వచ్చు నాడు మళ్లి పోయే నాడు ;
వెంట రాదు, ధనము కొంట బోడు ;
తాను యేడ బోనొ ధనమేడ బోవునో ? వి. 47

పుట్టు – బిత్తలి వలె పోవు – బిత్తలి వలె ;
తిరుగు – బిత్తలి వలె, దేహి ధరణి
యున్న నాటి కైననుపకారి గాలేడు. వి. 48

కాశి బోదుననుచు గడకట్టగానేల ?
వాశి – తీర్థములను వగవనేల ?
దోషకారికెట్లు దొరుకురా యాకాశివి. 49

ఇనుము విరిగెనేని యినుమారు ముమ్మారు
కాచి యతక నేర్చు కమ్మరీడు ;
మనసు విరిగెనేని మరి యంట నేర్చునా ? వి. 50

పరనారీ – దూరగుడై ;
పరధనములకాస పడక పరహితచారై ;
పరులలిగిన తానలుగక
పరులెన్నగ బ్రతుకువాఁడు ప్రాజ్ఞుడు వేమా. 51

అజ్ఞానమె శూద్రత్వము ;
సుజ్ఞానము బ్రహ్మమౌట శ్రుతులను వినరా !
యజ్ఞానముడిగి వాల్మికి
సుజ్ఞానపు – బ్రహ్మమొందె జూడర వేమా !. 52

నీళ్లలోని – చేప నెరి మాంసమాశకు
గాలమందు జిక్కి కూలినట్లు
యాశ బుట్టి మనుజుడారీతి జెడిపోవు ; వి. 53

బొంది యెవరి సొమ్ము పోషింప పలుమారు !
ప్రాణమెవరి సొమ్ము భక్తి సేయ !
ధనము యెవరి సొమ్ము! ధర్మమే తన సొమ్ము. వి. 54

నార యననవచ్చు, నమశివ యనవచ్చు ;
మేలు – వారి నమ్మిమెచ్చ వచ్చు ;
కొంగు – కాసు విడిచి గొబ్బున నీరాదు. వి. 55

మేడి – పండు జూడ మేలిమైయుండును ;
పొట్ట విచ్చి చూడ పురుగులుండు;

బెరుకు వాని మదిని బింకెమీలాగురా. వి. 56

ఉసురు లేని తిత్తి యిసుమంత వూదిన
పంచ – లోహములును భస్మమౌను ;
పెద్దలుసురుమంటె పెను మంటలెగవయా ? వి. 57

మందు దిన బోటు మానును;
మందు దినగ జేయు పొలతి మహిలో వలసున్;
మందు దిన కుదురు రోగము;
మందు దినం గలదు, పుష్టి మహిలో వేమా. 58

తలను పాగ పైని తగు – పచ్చడము బొజ్జ
చెవుల పోగులరసి చేరునర్థి;
శుద్ధ – పశువులౌట బుద్ధిలోనెరుగక. వి. 59

స్త్రీల సుఖము జూచి చిత్తంబు నిలుకడ
సేయని మనుజుండు చెడు నిజంబు;
యేటి – గట్టు – మానుకెప్పుడు చలనంబు? వి. 60

కూలినాలి జేసి, గుల్లా పుపని జేసి ;
తెచ్చి పెట్ట యాలు మెచ్చ నేర్చు ;
లేమి – జిక్కు – విభుని వేమారు దిట్టును. వి. 61

ఇంద్రియ పరవశుడధముం
డింద్రియ పరవశుడు భక్తియెడ మధ్యముడౌ ;
నింద్రియ జయుడుత్తముడు జి
తేంద్రియ సమ్మతుడు విన మహేశుడు వేమా. 62

తన గుణము తనకునుండగ
నెనయంగా నొరుని – గుణమునెంచును, మదిలో
తనగుణము తాను దెలియక,
పనరి యొరుని ననెడు వాడు భ్రష్టుఁడు వేమా. 63

వెర్రి – వానికైన వేష – ధారికినైన,
రోగికైన పరమ – యోగికైన,
స్త్రీలఁ జూచినపుడు చిత్తంబు రంజిల్లు. వి. 64

తావసించు – చోట తగనల్లడాయెనా ?
సౌఖ్యము గల భూమి జరుద వలయు ;
కొలకులింకెనేని కొంగలందుండునా ? వి. 65

భూమిలోన పుణ్య – పురుషులు లేకున్న
జగములేల నిచ్చు పొగులు గాక
నంత తరుచు దొరకరాడనాడను గాని. వి. 66

చిత్త – శుద్ధి గల్గి చేసిన పుణ్యంబు,

కొంచెమైననదియు కొదువ గాదు;
విత్తనంబు మఱ్ఱి – వృక్షంబునకునెంత. వి. 67

చెడ్డ వాని మిగులఁ జెరుచును దైవంబు
అడ్డ పడడు వానికాపదైన;
చెడ్డీన – చేనుఁజూచి యొడయుడు మెచ్చునా ? వి. 68

ఎక్కుడైన – యాశలినుమడి యుండఁగా;
తిక్కబట్టి నరుడు తిరుగుచుండు ;
కుక్కవంటి – యాశ కూర్చుండనివ్వదు. వి. 69

అరయ తరుచు కల్లలాడెడు – వారిండ్ల
వెడలకేల లక్ష్మి విశ్రమించు ?
ఓటి కుండ నీరు పోసిన చందాన. వి. [4] 70

గుణవతి యగు యువతి గృహము చక్కగనుండు,
చీకటింట దివ్వె చెలగు రీతి;
దేవి యున్న యిల్లు దేవార్చన – గృహంబు. వి. 71

ఇంటి యాలు విడిచి యిల జార – కాంతల
వెంట దిరుగు – వాడు వెఱ్ఱివాడు ;
పంట చేను విడిచి పరిగె యేరిన యట్లు. వి. 72

రాజ – వరులకెపుడు రణ – రంగముల చింత ;
పరమ – మునులకెల్ల పరమచింత ;
యల్ప – నరులకెల్లనతివెలపైచింత. వి. 73

తల్లి – దండ్రి మీద దయ లేని పుత్రుండు
పుట్టనేమి ? వాడు గిట్టనేమి ?
పుట్టలోన చెదలు పుట్టదా గిట్టదా ? వి. 74

ముందరి పోటులు మాన్పను
మందెందైనాను గలదుమహి లోపలనే ;
నిందల – మాటలు మాన్పెడు
ముం దెందైనాను గలదె? మహిలో వేమా 75

తత్వమెరుగు – వాడు దైవంబు నెరుగును ;
సర్వ – సారములను జంప జేయు ;
కదళి మ్రింగు వాడు గరళంబు మ్రింగునా ? వి. 76

నీళ్ల మీద బుగ్గ నిలచిన యప్పుడు ;
తళ్లు వేగ వచ్చి తాకు గాక ;
విడెడు – కుండకింత విభ్రాంతి పడుదురు ! వి. 77

హేమకార – విద్య నెరిగిన వారెల్ల
వెతలఁ బడని యట్లు విద్య చేత

తత్వమెరుగు వెనుక తనకు చింతేలరా ? వి. 78

జీవ – భావమెరుగ జెడదెన్నటికి మతి ;
దైవమునునెరుంగ దనరు బుద్ధి;
తేజముదయమంద దిమిరంబు నిలువదు. వి. 79

ఆశచేత మనుజులాయువు గల నాళ్లు
దిరుగుచుందురు భ్రమద్రిప్ప లేక ;
మురికి భాండమందు ముసరు నీగల భంగి. వి. 80

పర సమినుము సోకి బంగారమైనట్లు;
కప్పురంబు జ్యోతి గలసినట్లు;
పుష్పమందు తావి పొసగినట్లగు, ముక్తి. వి. 81

కుండ పగిలెనేని కొత్తది [5]గొనవచ్చు ;
భూ – తలంబునందు పొందుగాను
కూల బడిన నరుఁడు కుదురుట యరుదయా! వి. 82

జపము బాహ్య – పూజ జాల జేసి పిదప
కపటము విడ లేక కష్ట – నరులు
ముక్తినొంద లేక మునిగిరి తమమున. వి. 83

ఊర్ధ్వ – లోకమందునుచిత క్రమంబున ;
రూపమేమి లేక రూఢితోన ;
పరమ – యోగి చూచు, పరమాత్ముడితడని. వి. 84

సత్యమమరి యుండ, జ్ఞానమమరి యుండు,
జ్ఞానమమరి యుండ సత్యముండు
జ్ఞాన సత్యములును సమమై – న ద్విజుఁడగు. వి. 85

దానమొసఁగు కన్న, దేసంబు ★ [6]మరిహెచ్చు ;
దేసమొసఁగు కన్న, తెలివి హెచ్చు;
తెలివి కన్న నాసఁ □[7] దెగ వేసిన ది హెచ్చు. వి. 86

దొంగ మాటలాడ దొరుకునా మోక్షంబు ?
చేత గాని కూతచెల్లదెపుడు?
గురువు పద్దు గాదు, గుణహీన మది □ [8] గాక. వి. 87

గాలి లేని దీప – కళిక చందంబున,
లలు పసుళ్లు లేని జలధి రీతి;
నిశ్చలాత్మయెన్న నిర్వికారంబున
నుండెనే'ని, ముక్తియంద్రు వేమ. 88

మంట లోహములను మాను చీలలయందు
బటము గోడలందు, బరగ నిసుకఁ
బెట్టనంటున'ట్ల, బెనఁగు దేహము జీవి. వి. 89

కలుషమె'ల్ల (దెలియ), దల వంపులకు మూల
మ',రయ తత్వమెల్లనా'త్మఁబుట్టు;
తెలివినందుకు మరి ధీరుండు గావలె! వి. 90

అనగ ననగ రాగమ తిశయిల్లుచు నుండు
తినగ తినగ వేము తీపినుండు
సాధకమున బనులు సమకూరు ధరలోన. వి. 91

స్థూలము కను గుడ్డుసూక్ష్మంబు కన్పాప'
కంటిపాపనుండు కారణంబు.
కారణమున బ్రహ్మ – కళ నెరుంగ వలెను. వి. 92

తేనె తెరల జాడ తేనె టీగ యెరుంగు
సుమ – రసంబు జాడ భ్రమర మెరుఁగు ;
పరమ – యోగి జాడభక్తుండెరుంగును. వి. 93

అడవి దిరుఁగ లేదుయాకసమున లేదు,
అవనిఁ దీర్థ – యాత్రలందు లేదు ;
ఒడలు శుద్ధిఁ జేసియొడయని జూడరా ! వి. 94

కప్పురంపు మనసు గాంక్షించు యోగికి
జ్ఞాన – దీప – శిఖయుఁ దా నటించు ;
కాన వచ్చునాత్మ – క్రమమాణమైనిచ్చు. వి. 95

నీవాడిన నేనాడుదు ;
నీవుండిన నేను నుందు, నిర్విణ్ణుడనై ;
నీవు దలంచినఁ దలపుదు
నీవు నగిన నేను నగుదు ! నిజముగ వేమా. 96

నీరు కారమాయె, కారంబు నీరాయె;
కారమైన నీరు కారమాయె
కారమందు నీరు కడు రమ్యమైయుండు. వి. 97

శివుని యనుభవంబు సృష్టిలోపల లేక,
సంశయంబు చెడదు సాధకులకు;
చెలగు దివ్వె లేక చీకటి వాయునా ? వి. 98

ఇంద్రియముల చేతనెగ్గొందుచుండెడు
వెర్రి[10] మనుజుడేల వెదకు శివుని ?
ఇంద్రియముల రోసి యీశుని జూడుడీ. వి. 99

కడుపు నిండ సుధను గ్రమము తోఁ ద్రావిన
పాల మీఁదనేల పారు మనసు?
తత్వమెరుగ వెనుక తత్వంబు లేటికో ? వి. 100

ఉత్తమో – త్తముండు తత్వజ్ఞుడి(ల మీద)

మహిమఁ జూపు వాడు మధ్యముండు.
వేషధారి, యుదర – పోషకుడధముండు. వి. 101

హృదయమందు నున్న యీశుని దెలియక,
శిలలకెల్ల మ్రొక్కు జీవులార !
శిలలనేమి యుండు, జీవులందే కాక? వి. 102

గంగి – గోవు పాలు గంటెడైనను జాలు ;
కడివెడైన నేమి ఖరము పాలు ;
భక్తి గలుగు కూడు పట్టెడైనను జాలు. వి. 103

బండ మీద చెలమ పాటించి తవ్విన,
నలయికెక్కుడౌను, ఆశ లేదు;
గుంట పట్టు చెలమ కులముద్ధరించు రా . వి. 104

కాకి – గూటి లోన కోకిలమున్నట్లు
భ్రమరమగుచు పురువు బ్రతికినట్లు;
గురుని గొల్చు వెనక, గురువు తానౌనయా. వి. 105

మాట దిద్ద వచ్చుమరి యెగ్గు లేకుండ,
దిద్ద వచ్చు రాయి, తిన్నగాను;
మనసు దిద్ద రాదు, మహినెంత వారికి. వి. 106

మనసునందు ముక్తి మలయుచునుండంగ,
మనసునెరుగ లేక, మనుజులెల్ల,
మనసునంట లేక, మాయమై పోదురు. వి. 107

మనసు ముక్తి యనుచు, మదినెరుంగగ లేరు,
మనసుచేత దగిలి మాయమైరి;
మనసు తాన యైన మర్మజ్ఞుడగు యోగి. వి. 108

మదినెరిగిన వాని మహి గానమెందును,
మదినెరుంగు నరుడు మహిని నరుదు;
వెదకి తనువులోన వేడ్కతో నినుఁ జూచు. వి. 109

బ్రహ్మమును యెరుగదు భావమిందుండినా,
తనువు గుడి – గఁ జేసి, తన్ను నిలిపి,
లోక – బుద్ధి విడిచి, లో – జూపు జూడ రా. వి. 110

నిన్నుఁ జూచుచుండ నిండును దత్వంబు;
తన్నుఁ జూచుచుండ తగులు మాయ
నిన్ను నెరిగిన పుడె తన్ను దానెరుఁగును. వి. 111

గాలి గాలిఁగలసె, గగనంబు గగనంబు,
మన్ను మన్నుఁ గలసె, మంట మంట;
నీరు నీటఁ గలసె, నిర్మలంబైయుండె. వి. 112

వెదుక వెదుక దొరుకు వేదాంత వేద్యుండు ;
వెదుకు వానిఁ దాను వెదకుచుండు;
వెదుక నేర్చినట్టి వెరవర్లు గలరకో ? వి. 113

తను వలచిన దా వలచును
తను వలవక యున్న దన్నుఁదా వలవడి ('లన్.)
తనదు పటాటోపంబులు
తన మాయలు పనికి రావు (ధరలో వేమా) ! 114

స్వానుభూతి లేక, శాస్త్ర – వాసనల చే,
సంశయంబు చెడదు సాధకునకు;
చిత్ర – దీపమునను జీఁకటి చెడన'ట్లు. వి. 115

శాంతమున సకల కార్యము
సంతోషంబునను బొందు; సత్యము జయమౌ;
పంతము చెల్లును; ధర్మజు–
డెంతే'సి ప్రయాసముల జయించెను, వేమా! 116

ఉర్వి – జనులు, పరమ – యోగీశ్వరునిఁ జూచి,
తెగడు వారు గాని, తెలియ లేరు
అమృతమా'ది రుచుల హస్తమేమె'రుగును? వి. 117

పురుషుడె'న్నిగతులఁ బుట్టింది,★[18] మొదలుగ,
పాప చింతఁ జేయు పామరమున
మదిని గుంటి కుక్క మాంసము దిన్నట్లు. వి. 118

అంకిలెరిగి మాటలాడ నేర్చినపుడె,
పిన్న పెద్ద తనములె, న్ననేలల?
పిన్న చేతి దివ్వె పెద్దగా వెలుగదా? వి. 119

మొదటఁ బోయు నీరు (మొగి) బీజములకెక్కి,
మొదటికురుక వేగ మొలకలెత్తు;
మొలక పృథివి బెరిగి వెలయును వృక్షంబు. వి. 120

మగని కాలమందు మగువ కష్టించిన,
సుతుల కాలమందు సుఖముఁ బొందు.
కలిమి లేమి రెండు గలవెంత వారికి.
బలిమి, పుత్ర బలిమి బలిమి, వేమ. 121

ఆరు రుచులు వేరు సారంబు ఒక్కటి;
సత్య – నిష్ఠ వేరు సత్యమొ'కటి;
పరమ ఋషులువేరు, భావ్యుండు ఒక్కడు. వి. 122

తారకంబు జూచు దారి వేరే కల్దు;
సమము గాను జూడ, జక్కఁబడును;
వెర్రిగాను జూడ, వెలుగె'ల్ల బారురా! వి. 123

సజ్జనముల చెలిమి చాలింపఁగా రాదు;
ప్రకృతినెఱుగకున్న, భక్తి లేదు.
పలువలెట్టి రీతి భక్తి నిల్పుదుర'యా? వి. 124

ఇట్టి కనుల బ్రహ్మమెట్టు చూడఁగ వచ్చు?
జూచు కనులు వేరు, చూపు వేరు.
చూపు లోననుంచి చూడంగ వలవదా? వి. 125

దూలములను బోలు దురవస్థలను ఎల్ల
రోసి, యాసలన్ని గోసివేసి
వాసనను దెలిసిన వాఁడెపో బ్రహ్మంబు! వి. 126

మన్నును దినుమంటె, మండేరు జనులార?
మంటి లోని మేలు మరువనేల?
నీళ్ల లోని మేలు, నిఖిలమై యుండురా! వి. 127

జీవమేడనుండు? భావమెక్కడనుండు?
కాపురంబు యేడ గదిసి యుండు?
తనరుచున్న రెంటి స్థలమేల తెలియరు? వి. 128

ధనము గూడఁ బెట్టి ధర్మంబు సేయక,
తాను దినక లెస్స దాచుగాక,
తేనెనీగ గూర్చి తెరవరికియ్యదా? వి. 129

ఇచ్చే వారల సంపద
హెచ్చేదేకాని, లేమి యేలా కలుగున్?
అచ్చెలమ నీళ్లు చల్లిన,
విచ్చలవిడినూరుచుం డు, వినరా వేమా! 130

పాలఁ గలయు నీరు పాలెయ్యె రాజిల్లు,
నదియు సాంబ యోగ్యమైన యట్లు
సాధు సజ్జనముల సాంగత్యముల చేత,
మూఢ జనుడు ముక్తి మొనయు వేమ! 131

చెడిన మానవులను చేపట్టి రక్షించి,
కడకు దేర్చినట్టి ఘనుడు, తలప,
కడగి పుణ్యమైన కడు శివు – సన్నిధి,
నెడ తెగకయ యుందురెపుడు వేమ! 132

ఒకరి నోరుఁ గొట్టి, యొకరు భక్షింతురు,
వారు నోరు మిత్తి వరుస గొట్టు;
చేఁప పిండునేల చేఁపలు చంపును?
జనుడు చేప పిండుఁ జంపు వేమ! 133

కనులు పోవు వాడు కాళ్లు పోయిన వాడు
ఉభయులరయఁ, గూడి యుండునట్లు,

పేద పేదఁ గూడి పెనగొని యుండును. వి. 134

పరగ రాతి గుండు పగలఁ గొట్టగ వచ్చు,
కొండలన్ని పిండి గొట్ట వచ్చు,
కఠిన చిత్తు మనసు కరిగింపఁగా రాదు. వి. 135

అంత కొరత దీరి యతిశయ కాముడై
నిన్ను నమ్మి చాల నిష్ఠ తోడ,
నిన్నుఁ గొల్వ ముక్తి నిశ్చయముగఁ గల్గు. వి. 136

తత్వము తిరమైన, తావుల వెదకుచు,
తాను తత్వమగును, తత్వ – యోగి
తలపులన్ని యుడుగ, తానె,పో, తత్వంబు! వి. 137

మాటలాడ వేరె మనసు కొలది వేరె;
యొడలి గుణము వేరె యోజ వేరె;
యెట్లు గల్గు ముక్తి యేలాగు తనలాగు? వి. 138

వెలది చక్కదనము వెరవైన యాడును
విభుని కరుణ లేక వితగనుండు;
నీదు కరుణ లేక నేర్పులు కొర గావు! వి. 139

ఎంత కష్టముండునంత పాపపు చింత;
చింత చేత మిగులఁ జివుకు మనసు;
చింత లేక యున్న చెడని సంపద జూచు. వి. 140

ఎన్నాళ్లును దానుండును
యెన్నాళ్లును దాను నేర్చి యెన్నిట వెలయున్;
కొన్నాళ్లకుఁ దాఁ జన్న ను ★[28]
మన్నాయెను విద్య లెల్ల! (మహిలో) వేమా. 141

ధనమెచ్చిన్న మనమెచ్చును,
మనమెచ్చిన దుర్గుణంబు మానక యెచ్చున్;
ధనముడిగిన మనముడు గును;
మనముడిగిన దుర్గుణంబు మానును వేమా! 142

విన వలెనెవ్వరు చెప్పిన;
వినినంతనె తమక – పడక వివరింప వలెన్:
విని కని వివరము దెలిసిన
మనుజుడు పో నీతి – పరుడు, మహిలో వేమా. 143

ఈ కపట నాటకంబును,
ఈ కపటపు చదువులన్ని యింపు దలిర్పన్
ఏ కపటాత్ముడు సేసెనో,
యా కపటాత్మునకు మ్రొక్కి, యలరుము వేమా. 144

ఎండ వేళ చీకటేకమై యున్నట్లు,
నిండు కుండ నీరు నిలిచిన'ట్లు,
దండిని బరమా'త్మ తత్వంబు దెలియరో! వి. 145

ఎండిన మానొకట'డవిని
ఉండిననందగ్ని పుట్టి యూడ్చును చెట్లన్;
దండి గల వంశ మెల్లను
చండాలుండొ'కడు పుట్టి చదుపును వేమా! 146

శిష్య – వర్గమునకు శివు జూప నేరక
కాని మతము లోన గలుపు నట్టి
గురుని యెరుకన', రయ, గుడ్డె'ద్దు జొన్న, రా. వి. 147

ఇంటి లోని ధనము, "యిదినాది" యనుచును,
మంటి లోన దాచు, మంకు జీవి!
కొంటc బోడు వెంట గుల్ల కాసును రాదు. వి. 148

దేశ వేషములను తేట సేయక దేవు
డా'త్మ లోననుండననగి పెనగి;
వేసమ'రసి చూడ, గ్రాసంబు కొరకయో! వి. 149

మిరప గింజc జూడ మీద నల్లగనుండు;
కొరికి చూడ, లోన చురుకుమనును;
సజ్జనులగు వారి సారమి,ట్టులనుండు. వి. 150

పర్వత – వన – వాసి, పరిణామ వర్తన,
కూప – వాసికె'ట్లు గురుతు పడును?
బ్రహ్మ – నిష్ఠ వెంట ప్రాకృతుడ'రుగునా? వి. 151

కస్తురి యట చూడ, కాంతి నల్లగనుండు;
పరిమళించు దాని పరిమళంబు;
గురువు లైన వారి గుణములీలాగు, రా. వి. 152

దొంగతనము రంకు దొరపి యుండు జగతి;
రంకులాడికింత శంక బుట్టు;
దొంగకె('న్న) రే – వెలుంగొప్పు కాన'ట్టు. వి. 153

గురువు లేక విద్య గురుతుగా దొరకదు,
నృపతి లేక భూమి తృప్తిగాదు;
గురువు విద్య లేక గురుతర – ద్విజుcడొ'నె? వి. 154

అల్ప – సుఖములె'ల్లనాశించి మనుజుండు,
బహుళ దుఃఖములను బాధపడును;
పర – సుఖంబు నొంది, బ్రతుకంగ నేరడు. వి. 155

కాల – వశముc బట్టి, కర్మ – జీవుల పిండు ★[41]

మత్తులగుచును మద – మత్తులైరి;
ముత్తులైన జనుల మనసే'టి మనుసయా? వి. 156

(కడగి □[42]) వట్టి యాస కడతేర నివ్వదు
ఇడుములందుఁ బెట్టి యాడ్చు గాని;
పుడమి జనుల భక్తి బొ'డమంగ నియ్యదు. వి. 157

పాల లోన పులుసు లీలతోఁ గలిసిన,
విరిసి తునుకల'గును, విరివిగాను;
తెలివి మనము లోన దివ్య తత్వము □[43] తేట. వి. 158

దేహము లెస్సగనుండిన,
పోషణ – తత్వంబుల'న్ని పొందుగ దెలుసున్;
దేహము బడలిక బడినను,
పోషణ – తత్వములు (వచ్చి) పొందవు, వేమా. 159

అధికుడై'న రాజు ★[44] యల్పునిఁ జేపట్ట,
వాని మాట చెల్లు వసుధలోన
గణకులొ'ప్పియు'న్న గవ్వలు చెల్లవా? వి. 160

ధర్మమ□[45] రసి పూని ధర్మ రాజా'దులు,
నిర్మలంపు ప్రౌఢి □[46] నిల్పు కొనిరి;
ధర్మమే నృపులకు తారక §[47] – యోగంబు. వి. 161

దానములను సేయ ధర చేతులా'డక,
బహు ధనంబుఁ గూర్చి పాఁతి పెట్టి,
తుదను దండుగని'డి మొదలు చెడు నరుడు. వి. 162

నిత్యంబు కాని యొడలికి,
నిత్యము దుఃఖంబుఁ బడును, (నిరతము ధరలో;)★[48]
నిత్యా'నందపు పదవికి
నిత్యంబును దుఃఖ పడగ నేరరు, వేమా! 163

విను వివేకమ నెడు వింత గొడ్డలి చేత,
వ'లయు విద్య యనెడు నడవి నరికి,
తెలివి యనెడు గొప్ప దీపంబు చేపట్టి,
ముక్తిఁ జూడ వచ్చు, మొనసి వేమ. 164

ఎక్కడి సుతులె'? క్కడి పతు.
లె? క్కడి బంధువులు, సఖులు? నెక్కడి భృత్యుల్?
డొక్కు బడి పోవు వేళల,
చక్కటికిని నెవరు రారు, సహజము వేమా. 165

పాల నీరు క్రమము పరగ హంస యెరుంగు;
నీరు పాల క్రమము నెమలికే'ల?★[50]
అజ్ఞుడైన వాడున'ల శివునె'రుగునా? వి. 166

కన్నులందు మదము గప్పి కానరు గాని,
నిరుడు మందటే'డు నిన్న మొన్న,
దగ్గఱై,న వారు తమకంటె తక్కువా? వి. 167

దీపంబు లేని యింటను
రూపంబులఁ దెలియ లేరు, రూఢిగ తమలో;
దీపమ'గు తెలివి గలిగియు,
పాపంబుల మరుగు ద్రోవఁ బడుదురు, వేమా.[53] 168

ఏరు దాటి మెట్టకే'గిన పురుషుండు,
పుట్టి సరుకుఁగొనక పోయిన'ట్లు
యోగ – పురుషుడే'ల యొడలుఁ బాటించురా? వి. 169

మంటి కుండ వంటి మాయ శరీరంబు
చచ్చునె;న్నడైనఁ జావదాత్మ;
ఘటములె'న్నియైన గగనంబె యేకమే. వి. 170

మాయ'ను చెర – సాల, మనస'ను గొలుసౌను;
భేదమనెడు బొండ బెరసి యుండు;
యిట్టి బద్ధ – జీవికె'న్నడు మోక్షంబు? వి. 171

ఎరుక కన్నను సుఖమేలోకమున లేదు,
యెరుక నెరుగ నెవ'నికెరుక లేదు;
యెరుక సాటి యెరుక యెరుకయే తత్వంబు. వి. 172

కని యుండి కాన లేర ట
విని యుండియు వినగ లేరు విస్మయమే మో
"కని గుడ్డియు విని చెవుడం"
చ'నున'దినిజ'మయ్యె జగమునందున, వేమా. 173

ఊరకుంట దెలియనుత్తమ యోగంబు,
మానసంబు కలిమి మధ్యమంబు;
నాసనా'ది విధులున'ధమ యోగంబు,రా. వి. 174

మనసుఁ బూని గెల్చి మనసులో సుఖియించి
కడకు మోక్ష పదముఁ గనును వాడు;
చెట్టుఁ బెట్ట ఫలము చేకూరకుండునా? వి. 175

మాట లాడ వచ్చు మనసు నిల్పగ రాదు;
తెలుప వచ్చుఁ దన్నుఁ దెలియ రాదు;
సురియఁ బట్ట వచ్చు శూరుడు గారాదు. వి. 176

చూపు వెలయఁ జేసి, సూక్ష్మంపు వత్తిచే
చిత్తమనెడు దివ్వె, చెన్ను పరచి,
పాపమనెడు తిమిర మేపార బాపని
పాప జాతి గురుడు, పశువు వేమ. 177

గురువు చిల్ల – గింజ; 'కుంభమీదేహం బు;
ఆత్మ – కలుష – పంకమడుగుఁ బట్ట,
తెలిసి విరిచెనే'ని దివ్యా – మృతము తేరు. వి. 178

గురుడ నగా మొదలంతకు;
గురు – శిష్యుల'నంగనె'ల్ల కొమ్మలు కాగా
గురువును గానగఁ జాలరు
ధర లోపల మనుజులె'ల్ల; తలపరు, వేమా. 179

గురుడ నగా పరమా'త్ముడు
పరగంగా శిష్యుడ'నగ పటు జీవుడగున్
గురు – శిష్య – జీవ – సంపద
గురు తరముగఁ గూర్చు నతడు, గురువ'గు వేమా. 180

లోకములకు గురువు, లోకులకును గురు,
వదియుఁ దెలిసి 'మోక్షమందరోరి
గురునిఁ గనక నరక కూపము బొందిరి. వి. 181

జీవి లోననుండు స్థిరమును గానక,
తిరుగున'స్థిరంబు, 'వరుస నమ్మి,
స్థిరము నస్థిరమును దెలియ జీవికి ముక్తి. వి. 182

గతము జాతమంటె, కల గన్న యర్థంబు;
నడుచు కాలమే'మి నమ్మ రాదు
క్షణము లోని బ్రతుకు సంసార – విభ్రాంతి. వి. 183

తాన నంగనె'వరు తన – వార'న నెవరు
తెలిసి తెలియ లేరు, తిక్కనరులు!
అరిది పిసిని – కాయ పురుగు పద్ధతి గాఁగ! వి. 184

భయము సుమీ యజ్ఞానము
భయము'డిగిన నిశ్చయంబు పరమా'ర్థంబౌ;
లయము సుమీ యీ దేహము
జయము సుమీ జీవుడ'నుచుఁ, జాటర వేమా. 185

చచ్చె చచ్చెన'నుచు చావుకు వగచెడు
దీన – నరుల వెర్రి దెలుప రాదు
ప్రాణమునకు మృత్యు – బంధంబులుండునా? వి. 186

జనన మరణములకు సరి స్వతంత్రుడు గాఁడు
మొదట కర్త గాఁడు, తుదను గాడు
నడుమ కర్తన'నుట నగుబాటు కాద'కో! వి. 187

బ్రహ్మమే'డదనుచు, పలుమారు నాడేరు,
వెర్రి మూర్ఖ – జనుల విధముఁ జూడ;
బ్రహ్మమ'న్నిటందు, పరిపూర్ణమై యుండు. వి. 188

పసుల – వన్నె వేరు పాలెల్లనొక్కటి;
పుష్ప – జాతి వేరు, పూజ యొకటి;
దర్శనంబు వేరు, దైవంబు ★[61] యొక్కటి. వి. 189

పని తొడవులు వేరు, బంగారమొక్కటి
పరగ ఘటలు వేరు ప్రాణమొకటి
యరయ తిండ్లు వేరు, □[62] యాకలి యొక్కటి. వి. 190

కాన లేడు నుదురుకర్ణముల్, వీపును,
నెరులు గాన లేడు నెత్తిమీఁద,
తన్ను గాన లేడు తత్వమేమెరుగును? వి. 191

తిరిగి తిరిగి నరుడు మరులుకొనుటెగాక,
నందు వలననేమి యాస లేదు;
అంతరా – త్మ నిల్పు నతడె పో బ్రహ్మంబు! వి. 192

చిత్తమనెడు వేరు శిథిలమైనప్పుడె
ప్రకృతి యనెడు చెట్టు పడును పిదప,
కోర్కులనెడు పెద్ద కొమ్మలెండును గదా. వి. 193

తిట్టి కొట్టిరేని తిరిగి మారాడక,
నూరకున్నఁ జూడనుర్వి మీద,
వాడగు పరమాత్మవర్ణింప శక్యమా? వి. 194

కల్మషంబు పోక కనిపించదెందును,
రూపమెవ్వరికిని రూఢి తోడ;
తామసంబుడిగిన దగఁ గల్గు జ్ఞానంబు. వి. 195

నీటి లోని వ్రాత, నిలువక యున్నట్లు
పాటి జగతి లేదు, పరము లేదు;
మాట మాటకెల్ల మనసు గోరుచునుండు? వి. 196

దొంగ తెలివి చేత, దొరకునా మోక్షంబు?
చేతఁ గాని పనులఁ జేయ రాదు;
గురుడనంగ వలదు, గుణ హీనుడనవలె. వి. 197

ఆశల దెగఁ గోసి యనలంబు చల్లార్చి,
గోచి బిగియ బెట్టి కోపమడచి;
గుట్టు మీరు వాడు గురువుకు గురువు రా. వి. 198

ఆశలనెడు త్రాళ్ల నమర గోయగ జేసి,
పార వైవ గాని పరము లేదు
కొక్కు తిండి యాస చిక్కి చచ్చిన యట్లు. వి. 199

చెవులు గోరును మంచి జిలిబిలి పాటల,
తియ్యని మాటల తెరగు వినగ

చర్మంబు గోరును సరవి తోడుత శీత
మృదుల సంస్పర్శ సంపదలనె పుడు
కన్నులు గోరును కమనీయ వర్ణంబు
లైనట్టి రూపంబుల నువు తోడ
నాలుక గోరును, నయము తోడుత, తీపి,
యొగరు, కారమ్ము, చేదు'ప్పు, పులుసు,

ముక్కు గోరును సద్గంధములను జెలఁగి,
చెవులు చర్మంబు కన్నులు, జిహ్వ ముక్కు,
నిన్నియును గూడినటువంటి యిల్లు రోసి,
తన్ను గనుగొని సుఖియింప దగును వేమ. 200

ప్రథమ భాగము సంపూర్ణము.

## BOOK I.

1. The Yogi named Vemana hath shone forth in the world ; bow to him, ye men of virtue! while ye reverence him he will bestow on you sustenance and perfection. Listen O Vema, dear to the Lord of all !

2. When I cry "Speak, O God," why speakest thou not ? O speak to me, and powerfully ! Speak, O father, surely I shall recognize thy voice !

3. Observances void of purity of heart ! to what end are they ? to what end is the preparation of food without cleansing the vessel ? void of purity of mind, to what end is the worship of God ?

4. One real and good sapphire is enough, why collect a basketful of glittering, sparkling stones ? consider then, is not one verse, if worth reading, sufficient ?

5. While he looks to thee, O God, he forgets thee. How shall a man learn to know himself and thee ?

6. Who is the joyful man ? who is the unhappy ? if thou seek to know this, this is as evident as the sun shining down into a vessel of water.

7. Even as a lamp shines in a glass vase, thus shineth wisdom dwelling in the bodies of men of understanding.

8. A false teacher restrains us in all our acts. The middling, ordinary teacher, makes a multitude of senseless spells. But the good one combines the whole power of excellence.

9. Profitless are those men, who will bestow neither meat nor drink : what though they be born in the world ? what though they die ? are not the white–ants of the hillock also born ? and do they not die also ?

10. Is not the dying of all those we bring forth and of those who bring us forth, an evidence to us ? Shall our life be to us as the eternity of God ?

11. Whatever he may read who is devoid of understanding, his virtue continues only so long as he is reading; even as a frog is dignified only so long as it is seated on a lotus leaf.

12. At the sight of women the cupidinous man quits his meal, being stricken with the pain of desire; even as the grasshopper delights in viewing the fire that will destroy it.

13. Grass he created for cattle : wind as food for the serpent : and earth for the earth–worm, forgetting none : behold how he hath prepared food for all the inhabitants of the globe !

14. No man's disposition will alter, say what we may ; neither can a dog's tail be made straight : the stubborn woman will even put her husband in a basket and sell him.

15. The root–worm destroys the tree ; the sap–worm destroys the herb ; and the backbiter ruins every good quality.

16. Salt and camphor are of one semblance ; but if you examine and try the flavours, their tastes are diverse : thus do the excellent differ from other men.

17. Before the spirit depart give vital medicines and stay the soul in life ; but when the soul hath departed, to what end are reviving remedies ?

18. Truth and falsehood the Great Spirit alone knows : water alone truly knows the declivity and the rising ground : and the mother alone knows the generation of her son and also who is his father.

19. Though the limbs all wither, the teeth drop out, and the body tremble greatly with decrepitude ; though they be infirm with age, cupidity will never leave man.

20. If they see women, view wealth, or taste delicious sweets, will not desires be produced in all, even the best of men ?

21. In an unsuitable place never let us hold ourselves superior. To be low is no humiliation. Small is the image of a hill in a mirror.

22. If thine own mind contain duplicity, others will, like thyself, use craft towards thee : but if dissimulation leave thy heart, none in the world will be deceitful toward thee.

23. Though a foe worthy of death fall into thy hand, afflict him not : Conciliate him by goodness and bid him depart. This is death to him !

24. It is fit to perform no act tardily ; if thou hurry it, it will itself become evil. If thou take and cast down a raw fruit, will it ripen ?

25. In the waters a ship will float and swim smoothly : But if out, it cannot crawl even a cubit. Thus where he is not at home, the skilful is of no avail.

26. A crocodile while swimming in water will seize and destroy an elephant ; but out of the stream it is discomfited even by a dog. Its might then is local, not individual.

27. If there be in a tribe one of excellence, the tribe becomes illustrious by reason of his virtues, as the grove is distinguished for the sandal tree therein.

28. A pig will bring forth young at five or ten at a time ; an elephant produces but one. Is not then one man truly excellent, enough ?

29. Any one can instruct a man of understanding, but it is not in the power of others to teach the vile : Is it possible for any one to straighten the bend of a river ?

30. The light man will always talk big, but the excellent speaks coolly. Consider, will gold ring like bell metal ?

31. The vile countenances (or applauds) the vile, and agreeably to this does the hard miser laud the mind of the fools : the swine delights in mud, will it take pleasure in rose water ?

32. The Ganges flows with a tranquil course, but a foul stream rushes with a roar. Thus the base can never be mild as the noble.

33. If you have given your money[1] to an evil man to follow him about is all folly. If a cat has seized a fowl will it answer to your call ?

34. If a corpse leave a miser's house when he has given the money for the shroud and bier, "alas for the fees !" cries he, sobbing and sobbing as he weeps !

35. Coveting the gains of the hard miser the poor man follows him and bends humbly : this attachment is like that of the fox to the ram.

36. Would you kill a miser : no poison in the world is requisite : there is another mode ; ask him for a penny, and he will instantly fall down dead.

37. All their words are a lie, their whole heart is set on fraud. To what end then is the soul any longer ? of what good is life? If thy word be truth, this is a hundred additional years of life.

38. In the day of wealth a man is puffed up, and cannot see others ; when in poverty, he has nothing left to bestow : Is there any season free from the ills both of riches and those of poverty ?

39. Seeing he cannot see, he will not open that mouth of his. Hearing he heareth not, through arrogance. Such is the disorder[2] of the man of wealth !

40. To what end is an authority that can neither decide nor determine? of what use is a genius who neither can join nor loose? What good is there in the empty bragging of those who give neither meat nor drink?

41. He who neither eats for himself, nor will let his friends approach, the vicious brute, is like to a lifeless image (scarecrow) made and set up in a field.

42. If a sinner in his former birth performed no virtue, all his longing for wealth is like seeking to reap when you have forgotten to sow.

43. A lamp, if supplied with oil, flames meetly: a light devoid of oil expires. Thus when the body ceases to live our thoughts perish with it.

44. He that, relying on the prince, ruins the land, the sorrows of the people shall reach him, and at last he shall fall. How long shall the bounding ball retain its elevation.

45. What is called sin does not pertain to any peculiar place ; it is

attached to (or mingled with) our own acts. It is better, then, to keep one's eyes open, than to be a laborious performer of meritorious works.

46. Practising the humility of a fox, and talking obsequiously, he heaps up all his wealth, and does not use it: thus is rice sprinkled at the mouth of a bandicoot trap.

47. When he departs this life his riches follow him not, neither when he returns in another transmigration ; when he again dies he carries not his wealth with him : where does he go and where does his wealth go ?

48. Naked was he born and naked does he depart. He that is in the body wanders the earth as though naked : Long as he live he cannot become a doer of good.

49. Why make projects, saying, I will go to Casi (Benares)? why long after the noble holy springs? How shall that Benares (heaven) be attained by the evil doer?

50. Though iron break twice or thrice, the smith knows how to heat and weld it. If the spirit break who shall restore it ?

51. He who keeps himself afar from another's wife ; who desireth not another's wealth, but is benevolent ; and though others be enraged, is not worth ; and who lives in the esteem of others, is the wise Man.

52. Listen to the scriptures, that declare ignorance to he the servile (Sudra) state, and wisdom to be (Braminship) the priestly rank. Behold Valmiki the bard (who was once a highwayman) when his ignorance ceased, attained the Braminical rank.

53. Like as the fish in the waters, through desire of the delicious bait, is fixed on the hook and perishes : so a man if seized with desire is also ruined.

54. Whose is the body, that we should continually nourish it ? whose is the soul that we should devout to save it ? whose is our wealth? virtue alone is ours !

55. He may ejaculate Nara ! (Arjuna) or Namasiva ! (a name of the deity) and we may, in seeing him, say, Good ! Admirable ! and laud him; but he is in no hurry to open his purse and bestow a farthing.

56. If you behold the fig (ficus glomerata) it is like pure gold ; if you

open its belly and look in, it is all worms. Such is the ostentation of a reserved man.

57. By the groaning of a buffalo hide bellows (in the world)[3] the five metals are calcined : when good men grieve, will not a great flame arise to heaven ?

58. If the medicine is taken the wound will be cured. There is also a medicine which, if thou give it to her, a woman will love thee : there is a medicine by which disease is cured : if thou take a certain medicine, it causes fatness.

59. When he beholds a turban on the head, a well fitting coat, a fair belly and rings in the ears, the beggar approaches him, little supposing what a mere brute the miser really is.

60. He who being given up to the pleasures of women, cannot exercise firmness of mind, verily shall be ruined. Like as a tree on the river bank is ever unstable.

61. If thou wilt work for hire, and slave, and gain, and give it to thy wife, she knows to applaud thee: but a thousand-fold will she revile her husband, if he falls into poverty.

62. He that is given up to his senses is the lowest. He that is delivered up to his lusts shall through devotion become medial. He is the best who hath conquered his lusts. He who hath subdued his passions and commandeth himself is (hear me) the mighty lord !

63. His own disposition remaining, unaltered in him, he concerns himself to weigh in his mind the temper of another ! He who, himself yet ignorant of his own nature, laments only for his neighbour, is a fallen creature O Vema !

64. Whether he be a fool, or a fop, he he a patient or a pre-eminent ascetic, instantly on beholding women is the heart of a man delighted.

65. If the place where you are is troubled, you should pass to a more comfortable land. If the pond dry, will the cranes remain in it ? (An allusion to a fable in the Hitopadesa).

66. Were the earth void of the excellently virtuous, how should the world stand nor be burnt with fire? They are not so very frequent : but only here and there.

67. A good work performed with a pure heart, though small, is not trifling. How large is the seed of the banyan and the mustard tree !

68. Utterly does the Deity destroy the wicked. God does not interpose if evil befall him. Will the king be pleased at seeing a barren field ?

69. When his passions are redoubled, a man is seized with madness and roams the earth. Cupidity makes a man as restless as a dog.

70. How should fortune dwell in the houses of those who perpetually tell lies ? It is like drawing water in a leaky vessel.

71. The house of a virtuous young woman is orderly, she is like as a light shining in a dark room : The house in which a first wedded wife dwells, is like as the place of divine worship.

72. He that leaves his wife at home, and roams after incontinent women in the world is a madman. It is like leaving his fruitful field, to go and gather mere gleanings.

73. The thoughts of kings is perpetually on the battlefield. Eminent saints are constantly thinking on the Most High. But light men are always thinking on women alone.

74. The son who hath no regard for mother and father, what matter though he be born, what though he perish ? Do not the white-ants in a hillock come forth and perish as well as he ?

75. A medicine may always be found somewhere in the world, to heal wounds received in front. But hath any remedy been found to heal the wounds of slanderous words ?

76. He who knows the truth knows the Divinity, and this will enable him to slay all his lusts. Will he who has swallowed a delicious plantain, swallow bitter venom?

77. When a bubble stands on water, a rapid rush in passing destroys it. Alas ! what affection men feel for the frail earthen vessel of the body.

78. Like as all those who comprehend the science of alchymy by reason of that skill suffer no more sorrows, so when thou hast learnt the truth, thou shalt no more grieve.

79. If thou knowest the nature of life, and that it consists in the temporary union of soul and body, never shall thy mind perish in

delusion. If thou knowest the Deity, –wisdom shall shine within thee; after the light hath arisen darkness shall no more remain.

80. Through strong desire do men wander all the days of their life, unable to rid themselves of delusion; like to flies that settle on a vessel defiled with wine.

81. As iron by touching the Philosopher's stone becomes gold ; like as camphor unites with the lamp, and both become fire ; or like as the odour in a flower is united therewith, such is absorption : it consists in the uniting of our soul with the Divinity.

82. Though a vessel be broken, a new one is easily procured. Is it then marvellous that after a man's death he should acquire a new body?

83. After much meditation and external worship, wicked men, who cease not from hypocrisy, are unable to attain beatitude, and sink into darkness.

84. In the world above, after finishing his holy course, the perfected saint shall in reality behold the Great Spirit, devoid of all form, and say, This is He !

85. If thou be endued with truth, thou shalt attain wisdom ; by gaining wisdom, thou shalt attain the truth. He is the regenerate, who possesseth wisdom and truth in an equal degree.

86. Meditation is of superior merit to the bestowing of gifts; as understanding is superior to meditation ; and to cut off our lusts, is superior even to understanding.

87. If thou use the words of hypocrisy, how shalt thou attain beatitude? thy vain babbling shall never pass as good : this is no dignified undertaking, but only a fruitless inclination.

88. Like to the flame of a lamp that is placed out of the wind – like to the ocean free from defiling whirlpools – is the unagitated soul when free from change. This is named beatitude.§[9]

89. As metals unite with flame, and a spike with wood, and figures with the walls on which they are painted, so are the body and living soul united.

90. Know that sin is always the cause of drooping the head ; that all true good originates in the spirit, but to comprehend this requires

much firmness.

91. By talking and conversing affection increased : as you continue to eat even the bitter Nimba leaf, it becomes sweet ; so by practice may we succeed in any art whatever.

92. Large is the eye–ball, minute is the pupil ; yet in the pupil alone exists the source of vision : such are the mediums through which we view the Deity.

93. As the bee knows the direction of the hive ; and as the humble bee seeks where the sweetest sap is found : so does a devoted spirit seek after the perfected saint.

94. Though we roam the wilds, sanctity is not in them ; nor is it in the sky ; nor on earth in the confluence of holy streams. Make thy body pure and thou shalt behold the king.

95. The devout man who longs for a heart pure as camphor, shall himself shine as the flame of the lamp of wisdom. By the gradual progress of his soul shall he attain his desire.

96. What thou sayest, O God, I will say ! where thou dwellest I will remain enwrapt; my thoughts shall be like to thine ; and when thou smilest, I will also smile.

97. Water becomes saltpetre, and saltpetre turns into water ; nitrous water is converted into nitre : so strong is the attraction between a salt and a fluid.

98. If, while on earth he attain not the enjoyment of God, never shall the aspirant be freed from doubt. Can a house be luminous devoid of a candle ?

99. Why should the fool, who is still agitated by his lusts, seek after God ? Forsake your passions, and ye shall see him.

100. If one have drunk his belly full of nectar, how should his mind run upto milk? When we know the divine essence, to what end are other things ?[11]

101. The best of the excellent on earth is he who knoweth the truth ; he who displays his own greatness is in the middle state ; and he who wears a religious garb to nourish his belly is the lowest of all.

1.2 O ! ye who, ignorant of the God who dwells in the hear, bow

down to all stones, ye mere animals ! what is there in a stone superior to what is in a lining body !

103. A single spoonful of milk from a good cow is enough ; of what use is pailful of ass's milk ? a single handful of food given with faith (zeal or affection) is enough.

104. If you painfully dig a well in a rock devoid of a spring, you will suffer great weariness, but not gain your desire : but a pit dug in low ground will support a tribe.

105. Like a cuckoo lives in a crow's nest ; like the worms live that are hidden by a wasp ; ★[12]is he who honours a teacher : he shall himself become a master.

106. Speech may be corrected so as to be without irregularity ; a stone may be carved into a fine form ; but the mind can never be altered, no, not in the best of men.

107. Though the principles in which beatitude originates exist in our own heart, all men who are unable to know their hearts, and to restrain their minds, vanish in death.

108. They cannot learn that the heart is the source of perfection ; they are entangled in their lusts and perish ; he who is converted into pure mind is the saint who knows the great secret.

109. No where do we see one who knows his own heart ; he who knows his heart is rarely found. If he search, he shall with joy find Thee, O God even in the body.

110. The mind cannot see God as long as it is in this life : but convert thy body into a temple, and restrain thyself : give up all worldly thoughts, and see him with thy internal eye.

111. By looking to Thee, is wisdom ★[13] perfected ; by looking to ourselves, we fall into delusion ; when we know Thee, we shall know ourselves.

112. In the dissolution, at death, of the five corporeal elements air returns to air, ether to ether, earth to earth, flame to flame, and water to water ; thus does the spirit attain purity.

113. By searching and seeking, he who knoweth the scripture ★[14] is found : he seeketh the man who seeketh him; alas ! are there any who are wise and seek him ?

114. If we love him, he will love us ; if we love not him, never will he love us : all our display, all our hypocrisy, will be of no avail (in the world).

115. Without personal experience, the mere savor of the scripture will not remove the fears of the aspirant ; ★[15] as darkness is never dispelled by a mere painted flame.

116. By gentleness is every object pleasantly obtained: truth shall become victorious : our vow shall be accomplished. How great were the difficulties overcome by the gentle Dharma-Raz ! †[16]

117. When the sons of earth see the holy saint ‡[17] they revile him, but cannot understand him. Can the hand discern ambrosia from other tastes ?

118. However often he be reborn in the human form, stupidly does he meditate on sin alone: like a lame dog who in imagination eats flesh.

119. When one has learnt to speak prudently, why should we think of his youth or age? May not a lamp burn bright though held in the hand of an infant?

120. The water at first poured on the seed affects it, reaching the root; soon it raises a sprout j the shoot grows in the soil; and the tree comes to light.

121. If in the time of her husband's life a woman labours, she shall enjoy comfort in the time of her sons; all, however great, participate in wealth and poverty. The strength of strong sons is the greatest of all.

122. The six flavours ★[19] are diverse, but taste is one ; various are the creeds regarding truth, but truth is one: and saints differ among themselves, while he on whom they meditate is one.

123. If thou look to God through the appointed means, there is a certain; method of attaining to him: if thou look steadily to him, it shall become straight 5 but if thou look to him as a fool, all his light shall depart.

124. Cease not from friendship with the good: till we understand our fallen nature, we have no faith; how shall a sinner attain firmness in faith?

125. With such eyes as these how can we view the Deity? the eyes

తోడు తోడ నినను, తోడనే తోడౌ ను. వి. 10

శివుని మీద మనసు స్థిరముగానుంచిన,
నౌ ను మోక్షమ రయనౌ నథౌ ను,
శివుని మీద మనసు చీమంత తప్పిన,
కాదు, కాదు, ముక్తి కాదు, వేమ. 11

తల్లికె దురు కొనుట, తండ్రి కెదురు కొంటి,⋆ [10]
యన్న కెదురు కొనుట, యరయ మూడు,
పాతక ములనెరిగి వర్తింపగా వలె. వి. 12

లోభ, మోహములను, ప్రాభవములు దప్పు,
తలచిన పను లెల్ల దప్పి చనును;
తామొ కటి దలచిన, దైవమొ క్కటి దల్చు. వి. 13

వరలు రత్న – సమితి, వలె గూర్చు ధాన్యంబు.
జక్కదంచి, వండి మిక్కుటముగ,
సుష్ఠు భోజనములు జూర గాని డు వాడు
చెప్ప నేల? వాడె శివుడు వేమ. 14

ఒకటి క్రిందనొక్కటొ నర లబ్ధము బెట్టి,
వలనుగ గుణియింప వరుస బెరుగు,
నట్టి రీతినుం'డునౌ దార్య – ఫలములు. వి. 15

అన్నమ రుగనతనికన్నంబు బెట్టిన,
పార వేసు, దాని ఫలిత మేమి?
ధనికునకు నొసంగు దానములటువలె. వి. 16

ఇరుగు పొరుగు వారికెనయు సంపద జూచి,
తమకు లేద టన్న, ధర్మమేమి?⋆ [11]
ధర్మమన్న తొల్లి దన్నుక చచ్చిరి,
కర్మఫలము నేడు గలిగె వేమ. 17

ఆకలన్న వారికన్నంబు బెట్టితె,
హరునకర్పితముగనారగించు,
ధన – విహీనునకిడు దానముల టువలె. వి. 18

కలిగి పెట్ట లేని కర్మ – జీవులకెల్ల,
తిరిపెమును దొరకదు దీనులార!
తెలియ జూచు కొనుడు దృష్టాంతమి ది మాకు. వి. 19

తిరిపెగాడ యినను తిరిపెమె త్తినయట్టి
తిరిపెమందు తాను తిరిపెమి డిన,
తిరిపెము తిరిపెమున దిగబడిపోవురా. వి. 20

తాము బలిమి బెట్ట తమకు తామే కల్గు,
నడుగనిడిన తాముం డుగ గలుగు,
నిందునీని వానికెందును గల్గదు. వి. 21

తాము గడన సేయు ధనము తమది యని,
నమ్మి యుంద్రు వెర్రి నరులు, భువిని,
తాముసొ కరికి చ్చు, ధనమింతియే కాక,
కడమది తమకేల గలుగు వేమ. 22

తాము దినకన టుల ధర్మము సేయక,
కొడుకులక ని ధనము గూడ బెట్టి,
తెలియ జెప్ప లేక తీరిపోయిన వెన్క,
సొమ్ము పరులనంటు, జూడు వేమ. 23

దాచిన ధనమునకు, తానును కొడుకును
వాంఛ బడుటె కాని, వట్టి భ్రమలు;
భాగ్య – హీనునకును, ఫలము లభించునా? వి. 24

భాగ్యహీనునకును, పరుసవేది దొరుక
న దియు నిల్వద పుడు వదలు గాక;
వానతోడ వచ్చు వడగండ్లు నిల్చునా? వి. 25

ధన – విహీనుడైన తండ్రి గర్భంబున,
భాగ్య – పురుషుడొకడు (పరగ) బుట్టి,
బహుళ ధనము గలిగి భద్ర – మార్గంబున,
పరులకు పకరించి, ప్రబలు వేమ. 26

ఇహమునందు బాధలెన్నెన బడ వచ్చు
యముని బాధ – లేకనేమర వలెను,
పరుల – బాధ లేక బ్రతుకుడీ, నరులార. వి. 27

★వల్ల వైపు లేక, వాగ్దత్తమ టుచేసి,
యదిగొ యిదిగొ యనుచునా న బెట్టి
గడువు బెట్టి రేపు గడియగా నిమ్మని
గడియ లోన బడియె, గదర వేమ. 28

పరులకు పకరింప, పాప – క్షయంబగు
పరులకు పకరింప, పట్టు కొమ్మ,
పరులకు పకరింప పరలోక – సాధన;
పరులకు పకరింప, బలిమి వేమ. 29

అర్థవంతు – సొమ్మునా సింతుర, ర్థుల;
య్యర్థికీని సొమ్ము వ్యర్థమౌ ను
వ్యర్థమైన సొమ్ము వ్యర్థుల జేరురా. వి. 30

ధర్మ – కంటకుండు ధనముచే గర్వించి,

సకల సంపదలను చాల బొరలి,
కడకు, తాను మేలు గానక, చెడి పోవు. వి. 31

ఇంతి తనదు పేరునెల్ల కాలంబును,
ప్రజలు దలచునట్లు ప్రతిభ గాంచె,
నింతకి పతి – భక్తి యెంతన వచ్చును? వి. 32

ధర్మమునకు కీడు దలచిన వాడు, తా
దుష్ట – మార్గుడగును, దోవ చెడును;
గురువు పత్ని గవయ గోరెడు – వాడు, తా
మొదలు, సెడును, జూడ మొనసి వేమ. 33

అలయ చేసి మలచి యడిగెండ్లు మలిగెండ్లు,★
తిరిపెమి డెడు, కటిక దేబెలెల్ల,
నెలమి మన్ను దినెడునెర్రలౌ దురు సుమీ. వి. 34

మత్సరంబు, మదము, మమకారమనియెడి
వ్యసనములను దగిలి నుసల బోక,
పరులకు పకరించి, పరము నమ్మికనుండి,
యొనరుచుండు, రాజ – యోగి. వేమ. 35

దాన – ధర్మములును, దయయు, సత్యము నీతి,
వినయ, ధైర్య, ధ్యుర, వితరణములు
రాజు – పాలిటికివి రాజ – యోగంబులు. వి. 36

క్రొవ్వు బట్టు, పొరలు క్రూర కర్ముల పొరల్,
నవ్వు జేసినట్టి రవ్వ పొరల
వెవ్వరైననేమి, యినజు వాకిటగాని,
యవ్వలికిని బోవునటర, వేమ! 37

రోగినరసినట్టి లోకోప – కారులు
భోగ – భాగ్యములను, బొంది, తుదను,
పూర్వ – వాసన దెగి, పురహరు తావున,
మ్రోగుచుందుర ట్టె, మొనసి. వేమా. 38

జ్ఞానమెన్న గురువు; జ్ఞాన హీనము బుద్ధి;
రెంటి సందు రిమ్మ రేచు నపుడు;
రిమ్మ దెలిసెనేని రెండొక రూపురా. ★[18] వి. 39

పుట్టినదియు మొదలు, పురుషుడే కాలంబు,
పాపమె, రిగి, శుద్ధ పశువుగాక,
ముదిసి యోగి కరణి, ముద మొప్పగావలె. వి. 40

సకలాకారుడనంతుఁడు
సకలాత్మల యందు సర్వ – సాక్షియుదానై,
సకలమున నిర్వికారుం

డకలంక – స్థితిని, బ్రహ్మమన బడు, వేమా. 41

నేనెవ్వడనని తలచడు,
మానసమున పుడమి లోని మనుజుండకటా!
కానఁడు తను సకలంబును,
మానుగ గనుగొనుట యెట్లు, మహిలో. వేమా? 42

జనుడు తెలివినొంద, చంచలింపదు మది,
దైవమును దెలిసిన తగులు బుద్ధి,
(తివురు) భాను – జూచి తిమిరంబు నిలుచునా? వి. 43

పగలు రేయి మరచి, భావంబును మరచి,
తాను సేన, నయెడి తలపు మరచి,
యుండు వానినెంచును త్తమ యోగి, రా. వి. 44

మంట, లోహమందు, మాకుల, శిలలందు,
పటము, గోడలందు, ప్రతిమలందు,
తన్ను దెలుసుకొరకు తగలదా పరమాత్మ? వి. 45

మనసు లోని వాని, మానుగా దెలిసిన,
నుర్వి – జనులు వాని యోగి యంద్రు;
నీవు నిన్నెరుంగ, నీవె, పో, శివుడవు. వి. 46

మాట లోని వాని, మహిమ తా దెలియక,
మాట దెలియ లేక, మమత జిక్కె,
మాట దెలిసినేని, మరి యాత్మ యోగి రా. వి. 47

వ్రేయ వ్రేయ – గాను, విత్తనమ నిపించు,
వ్రేయ వ్రేయ, ప్రబల వృక్షమ గును,
తెలియ తెలియ, వాడు దేవుడ నందగు. వి. 48.

గడనగల పురుషు గనుగొని,
యడుగులకును మడుగులి డుదుర తివెలు ధరలో,
గడన విడు, పురుషు గనుగొని,
నడ పీనుగ వచ్చెనంద్రు, నాతులు వేమా. 49

వంటు దప్పున పుడు వంటకము విషంబు,
కంట జూడగానె, కంటగించు,
కంటకమున దిన్న, కడి గండమై వచ్చు. వి. 50

వంటి వచ్చున పుడు, వంటకమ మృతంబు,
కంటికింపుగాను, కానుపించు,
నొ డల తినిన తిండి, వడి మించగను దోరు. వి. 51

కలిగి ధర్మమివ్వ గానని వారును,
గలిగి తినకచాల, గ్రాగు వారు,

కలిమినె చట జూడ, గానక చెడుదురు. వి. 52

అల్లువాని మృతికినాత్మ జింతించును?
తనయు మృతికి, దానె దల్లడిల్లు;
పుణ్య పురుషు మృతికి, భూమిలో జనులకీ,
యుగము గ్రుంగిన ట్టులుం,'డు వేమ. 53

సకల విద్య నేర్చి వచ్చి, బ్రతుకు విద్య,
యొ కటి నేరమ నుచును ర్వి జనులు,
కటకట బడుదురు, కడ హోని దెలియరు. వి. 54

దూర – దృష్టి గనరు, దుడ్డిన★[23] దనుకను,
పారు పట్టె రుగరు, పడిన దనుక;
దండ – నాధ్యుల,రయు, ధర్మ – సాధ్యులు గారు,
భూమి జనులు; వెర్రి బుద్ధి, వేమ. 55

ముష్టి, వేప చెట్టు, మొదలుగా ప్రజలకు,
పరగ మూలికలకు పనికి వచ్చు,
నిర్దయాత్మకుండు నీచుడెందునకును,
పనికి రాడు గదర పరగ వేమ. 56

ప్రభువు కోతియైన, ప్రగడలు పందులు!
సైనికుండు పక్కి, సేన పసులు;
ఏన్గుల శ్వచయములె లుకలు, పిల్లులు. వి. 57

తిట్టెనేని, మొట్టు; మొట్టితే, కొట్టును;
కొట్టెనేని, యముడు కొద్ది పరుచు;
కోపమెంచ, చెడ్డ పాపము, నర – హత్య. వి. 58

కోపమునను ఘనత, కొంచమై పోవును,
కోపమునను మిగుల గోడు జెందు,
కోపమ డచెనేని, కోరికెలీ డేరు. వి. 59

కోపమునను, నరక – కూపము జెందును;
కోపమునను గుణము కొంచెమ గును;
కోపమునను బ్రతుకు కొంచెమై పోవును. వి. 60

రాజు మాట వలెను రసికుడాడ–గ వలె;
నెంత పనికిను బికి, యెగర రాదు;
కదిసి యెగిరెనేని, గ్రహ – సమానము గాదె,
దొడ్డు, కొంచమే, ల దొరుకు, వేమ? వి. 61

సాధు – సజ్జనులను సంతరించిన వాడు,
ప్రజల సంతసంబు పరచు వాడు,
కదసి, శాత్రవులను కరుణ జూచిన వాడు,
పాదుకొన్న ముక్తి – పరుడు వేమ. 62

(పరగ) లేమి చేత, బంధువుల్ పగవారు;
పరగ లేమి చేత, పరము దప్పు;
పరగ లేమి చేత, పరపతి దప్పురా. వి. 63

నేర్చి నడతునన్న, నేరమి (తా) వచ్చు;
నోర్చి నడతునన్న, నోర్పు రాదు;
కూర్చి నడతునన్న కూడంగని య్యదు. వి. 64

ధనము లేమి యనెడు దావానలంబును,
తన్ను జెరుచును, దరి దాపు జెరుచు,
ధనము లేమి చూడ, దలచనే పాపంబు. వి. 65

కాపు బలిమి యున్న, కరణానక ది బల్మి;
కరణము బలిమెల్ల, కాపు బలిమి;
కాపు సంతసంబు కరణము సంతోష–
మ రసి చూడ, లోకమందు, వేమ. 66

కనక గ్రామమునకు కారణ – కర్తలి
ట్లుండ నగుచును భయులుండిరేని,
గండ – పక్షి – యుగళముండిన రీతిని,
యుద్ది గూడి, బ్రతుకుచుంద్రు, వేమ. 67

చేకొనుచును తమకు చెయి సాగినంతలో,
చెడిన ప్రజల రక్ష సేయ లేని,
తనదు సాగుటేమి తన, తనువది యేమి? వి. 68

దోపుని చ్చు వాడు, తోడనే నెర దాత,
దోచుకొన్న – వాడు, ద్రోహి యయ్యె;
ప్రాపుఁ జూపు వాడు, పరమ – పుణ్యుండయ్యె,
ప్రాపుఁ జెరుచు ★[27]వాడు, పశువు వేమ. 69

కాలము తనకి క చాలా
కాలము గలదంచునున్న, కాలమునందున్,
కూళుడు, తను దా దెలియక,
కూలెను తొలి – బామునందు; గొబ్బున, వేమా. 70

కూట – వాసి యగుచు, గుణముల బచరించి,
నీట నీడ వలెను, నిలిచి యుండు,
నుదక – ఘటము బగులను పరి జూచిన గాని,
సూర్యుడొకడు గాడు, చూడు, వేమ. 71

ప్రాకు జేసిన వర్తనల్ వదట★[28] గలిపి,
కొత్త వర్తన జేతురు, కోడెకాండ్రు;
కన్న □[29]తల్లిని విడనా డి కష్ట పెట్టి,
యన్య కాంతల పోషించు నట్లు, వేమ. 72

వావి, వర్తనలును, వరుసను మర్యాద,
దప్పి, నడిచెనేని తగులు కీడు;
వదలద పుడు దాకునది తప్పితే, తుది
ముసలి ముప్పునై న మునుగు, వేమ. 73

ఇంగలంబు తోడని లన ల్పు తోడను,
పరుని యాలితోడ, పతితు తోడ,
సరసమా డుటె ల్ల, చావుకు మూలంబు. వి. 74

మనసు నిల్పినట్టి మర్మజ్ఞుల గు వారు,
గరిమ మోక్ష పదము గన్న వారు;
చెట్టు బెట్టు, ఫలము చేకొనడా తాను? వి. 75

తను దా దెలుసుట, తత్వము,
తనక న్యులు బోధసేయ, ధరలో గలరే?
తను దా దెలియకనుండిన,
తనకె వరున్ దెలుప లేరు, తథ్యము, వేమా. 76

మంచి వారు లేరు, మహి మీద వెదకిన,
కష్టులెందరైన గలరు భువిని
పసిడి లేదు గాని, పదడెంత లేదయా! 77

మాటలాడ నేర్చి, మనసు గరుగ జేసి,
పరగ ప్రియము పుట్ట, పలుకకున్న,
నొకరి చేతి సొమ్ములూ రక వచ్చునా? వి. 78

అండములను బుట్టున(లర) ప్రాణులు కొన్ని,
బుద్బుదముల బుట్టు, పురుగులెల్ల,
స్వేదమునను బుట్టు, జీవులు కొన్ని రా. వి. 79

అన్నమ ధికమైనన దియు దా జంపునా,
యన్నమంటకు న్న, నాత్మనొ చ్చు,
చంపనొంప బువ్వ చాలదా? వెయ్యే ల?★[31] వి. 80

ఆశలు డుగ గాని, పాశ – ముక్తుడు గాడు;
ముక్తుడై న గాని, మునియు గాడు;
మునియునై తె గాని, మోహంబులు డుగవు. వి. 81

చంప దలచు రాజు చనువ గ్గలంబిచ్చు;
చెరపనున్న పగర చెలిమి సేయు;
కరువనున్న పాము నెరి దాచుకొని యుండు. వి. 82

చెరుకు లోననైన చెడ్డ గుణంబున్న
తీసి వేయకున్న తినగ బొసగ –
దంతిపురము ద్రోహి యాతడెట్లుండు, రా. వి. 83

తనకు లేని వాడు దైవము దూరును,
తనకు గలిగెనేని, దైవమే ల?
తనకు దైవమునకు, తగులాటమే★[34] శాంతి. వి. 84

తనదు మనసు చేత దర్కించి జ్యోతిష -
మెంత జేసెన నున దెంచి చూడ,
తన యదృష్టమెల్ల దైవమునకు దెల్సు. వి. 85

తన్ను దెలియు వారు దైవజ్ఞు లెంతయు,
నిన్ను దెలియరేని నిలువరైరి;
మాయ దెలియకు న్న□[35] మంటి పాలైర యూ! వి. 86

దైవ - మతుల నరులు తమవంటి వారని,
యరసి గూడ - తత్వమ రయ లేరు,
ఇట్లు మాయ పడిననెట్లు మర్మము దెల్సు? వి. 87

నీవు గలుగు చోటు, నెళవు దెలియు వాడు,
వసుధ యందు త్రోవ వదలడెందు,
కాలు గదలనీక, గ్రక్కున జేరునో. వి. 88

నీవు నిలిచియుండ, నిఖిలంబు నిలువదు,
నిలిచియుండునెండ - నీరు వలెను;
నీవు నిశ్చయంబు, నిఖిలంబు మాయయు. వి. 89

మొదటనతడు జ్ఞాన - ముద్రాంకితుడు గాక
నా విధమును దెలియనజ్ఞుడగుచు;
నడుమ జ్ఞానమొ దవ నగుబాటు గాదయా? వి. 90

పికము వనము లోన విలసిల్ల బలికిన -
భంగి, ప్రాజ్ఞ - జనుల పలుకు గులుకు;
కాకి కూత బోలు, కర్మ - బంధుల కూత. వి. 91

చిక్కి యున్న వేళ సింహంబునైనను,
బక్కకుక్క సేరి , బాధ సేయు;
బలిమి లేని వేళ, పంతంబు సెల్లదు; వి. 92

జ్ఞానులమని యెంచి చపలా త్ముల గు వారు,
తెలివి లేక, తమ్ము దెలియ లేరు,
కష్ట గహనమందు కాద్పడి యున్నారు. వి. 93

పాప పుణ్యములను పసి - గాపె రుంగునా?
ధరను పరమ యోగి యెరుగు గాక;
లోని పొందికె గని లోహముల్ గూర్పరో? వి. 94

పెద్దల వచనములు ప్రేమతో జూచి, తా
నటుల నడవ బోవన నువు పడదు;

పులిని జూచి నక్క పూత బూసిన యట్లు. వి. 95

బుద్ధి – యుతునకే ల పొసగని సఖ్యంబు?
కార్య వాదికే ల కడు చలంబు?★[37]
కుత్సితునకునే ల గురు – దేవతా – భక్తి? వి/ 96

వినుకరి కనుకరి గోరును,
కనుకరి యాకాంత గూడి, గవయగ గోరున్,
కనుగొన ప్రేమన్ బొరలును
ఘనతర మోహంబు చేటు, గదరా, వేమా.□[38] 97

ఎల్లి, రేపు, నేడ,దే లాగు నైనను,
మనసు నిలుపు వాడు మంచి వాడు,
శివుడు భర్త కర్త; చింతింపనే లరా? వి. 98

మరువ వలె పాప – సంగతి
మరువంగా వలెను దురము మరి విశ్వములో,
మరువ వలె పరుల నేరమి,
మరువంగా వలదు మేలు; మహిలో వేమా. 99

ఏమి గొంచు వచ్చెనేమి దా గొని పోవు?
పుట్టు వేళ నరుడు గిట్టు వేళ?
ధనములె చటికే గు దానే గునె చటకి? వి. 100

కడుపు లోని రోత కడు నోటి యెంగిలి
కడుగ వశమె బ్రహ్మ కొడుకుకైన?
సత్యమున్న కొంత జగతిపై సిద్ధించు. వి. 101

ఆశ గోసి వేసి, యనలంబు సల్లార్చి,
గోచి బిగియ గట్టి, కోపమ డచి;
యాస విడిచినేని, యతడు దా యోగిరా. వి. 102

గుణ – విహీన జనుని, గుణమెంచగానేల?
బుద్ధి లేని వాని పూజ యేమి?
మనసు లేని వాని మంత్రంబులే మయా? వి. 103

కూడు విడిచియు శత – కోటి పడగలెత్తి,
మాటి మాటిక దియు మంట గలిపి,
కాటికే, గు వేళ, కూటికి మోసమై,
దాటి పోదురు జము★[40] దరికి వేమ. 104

గీము□[41] విడిచిపెట్టి, గిక్కురుమ నకుండ,
జీవు విడుచు వేళ శివుని దలచు,
మనసు గొల్పకయును మాయచే బొరలెడు,
పాప – జనులకె చటి పరము వేమ? 105

తనకు జేయు మేలు తా దెలియగ నేర్చు,
నె లమి తోడ కుక్కయెరుక భువిని;
తనకు జేయు మేలు, తా దెలియగ లేడు,
మనుజుడెంత ఖలుడు! మహిని వేమ! 106

హీన నరుల తోడనింతుల తోడను,
పడుచు వాండ్ర తోడ, ప్రభువు తోడ,
ప్రాజ్ఞ జనుల తోడ, బ్రహ్మఘ్న – జనులతో,
వైపు దెలిసి పలుక వలయు వేమ. 107

అధిక జనుల తోడ నాప్తుల తోడను,
పరువు గురుతె రింగి పలుకకు న్న,
వ చ్చు చెడ్డతనము, హెచ్చుగా గాంభీర్య –
హాని జెందు తనకున పుడు, వేమ.

అరుదుగాన డిగిన యతడ ర్థి గాబోడు,
తరచుగానొ సగక, దాత గాడు,
దాతక ర్థికింత తారతమ్యము గల్గు. వి. 109

తల్లి దండ్రులందు దారిద్ర్యయుతులందు,
నమ్మిన నిరుపేద నరుల యందు,
ప్రభువులందు జూడ, భయ భక్తుల మరిన,
ని హము పరము గల్గునె సగ వేమ. 110

"ముట్టు ముట్ట"నుచును "ముట్టరాదం"దురు,
ముట్టుకు దరి యేమి? మూల మేమి?
నవ – బిలముల మురికి, నరులకందరకును,
పుట్టగానె పుట్టు ముట్టు వేమ. 111

పరగ తానొ సగక పరులు చెప్పిన దై న,
ని వ్వజాలక విధినె సగు వాడు,
పొట్టు దినెడి లండి బువ్వలు బెట్టునా. వి. 112

అండ దప్పిన నరుడ తి ధార్మికుని యిల్లు,
జేర వలయు, బ్రతుక జేయున తడు,
ఆవిభీషణునకునతి గారవంబున,
భూతలమున రాము రీతి, వేమ. 113

సకల విద్యజూచి, సంతోష పడవచ్చు,
చెయ్యి సాచి, కాసుని య్యలేడు;
చెలగి యొరులకై తె చెప్ప వచ్చును గాని,
తాను జేయ లేడు, ధరను, వేమ. 114

ధర్మ – సత్యములను, దప్పక చేయుని,
కర్మ – జీవి మేలు గాన లేడు,
నిర్మల – హృదయుండు నీ★[45] రూపముననుండు. వి. 115

ధనము లేమి కులము తక్కువ పడివచ్చు,
ధనము లేమి కీర్తి దలగి పోవు;
ధనము లేమి శుచిని దగ బుట్టని య్యదు,
ధనము లేమి ఘనత దప్పు, వేమ. 116

ధనము – లేమి, సుతులు తప్పుల బెడుదురు,
ధనము లేమి పత్ని దాకనాడు;
ధనము లేమె వరికి తాళికై యుండదు. వి. 117

చచ్చు వారలె వరు? చావని వా రేరి?
చచ్చి బ్రతికి యుండు, జనము లె వరు;
విచ్చలవిడిగా □[46] ను, వివరించి చూడ రా. వి. 118

బ్రతుకు వార లె వరు, బ్రతుకకుందురె వరు,
బ్రతికి బ్రతుకు లేని, ప్రాణు లెవరు?
క్షితిని శోధ జేసి, స్థిరముగ జూడరా. వి. 119

పెట్టు వార లెవరు? పెట్టకుందు రె వరు?
పెట్టి పెట్టనట్టి దిట్ట లె వరు?
పట్టు దప్పకుండ, భావించి చూడరా. వి. 120

పుట్టు వారలె వరు? పుట్టకుందురె వరు?
పుట్టి పుట్టనట్టి, పురుషులె వరు?
పుట్టి పుట్టని యటు, బోధించి చూడరా. వి. 121

కట్టు వారలె వరు? కట్టని వారేరి?
కట్టి కట్టు లేని కర్ములె వరు?
గట్టిపరచి, లెస్స కనుకల్గి చూడరా. వి. 122

ఇట్టి పద్య – పంచకై ష్యము దెలిసిన,
పెట్టి, పుట్టి, కట్టి, పృథివి బ్రతికి,
చచ్చి, శుద్ధుడగుచు, సర్వజ్ఞుడై, నిల్చు
నె ల్ల మహిమ నీకు జెల్లు వేమ. 123

ముక్కు కోపములును, మోహ – లోభంబులు,
★[48]న క్కజంపు క్రూరమ ధికమయ్యె;
కక్కసంబు సేత కాలుని చేతను,
మొక్క బోదురు తుది, మొనసి వేమ. 124

చిత్తము గల యోగి శివుని వలెనె యుండు,
మిథ్య – యోగి యుండు మిడత వలెను,
నిత్యుడైనయోగి నీవలెనుండురా. వి. 125

ఉన్న సరికి మనుజుడు పకారి గాలేక,
కన్ను గనక నెల్ల గర్వములను,
దీనులై న వారి దిగువాయిగా జూచి,

పరము గనక నూత బడును, వేమ. 126

రోగియైన వాడు రోగినె రుంగును;
రోగిన రసి చూచి రూడి గాను,
రోగికి డిన వాని, రాగి బంగారౌను. వి. 127

ఎదుటి తన బలంబునెంచుకో నేరక,
దీకొని చలముననె దిర్చెనేని,
యెలుగు పంజుసేవకే ర్పడు చందమౌ. వి. 128

ఓగు బాగె రుగని యొట్టి మూఢ– జనంబు
లి ల సుధీ – జనములనెంచుటెల్ల,
మృగపు★[50] తోడ, కుక్కమొరగిన సామ్యమౌ. వి. 129

నేరని జనులకును నేర్పు నేరములె ల్ల,
చక్క జేతుర రయ సాధు జనము,
లొ ప్పు దుర్జనములు తప్పుగనెంతురు. వి. 130

దిక్కు లేని రోగి, దీనత బాపిన;
పురుషుడి హము నందు పూజ్యుడ గును;
పరమునందు వాని భాగ్యమేమ నవచ్చు?★[51] వి. 131

పలుగు వానికే ల పర – సమృద్ధి దలంప?
పలుగు వానికేల భక్తి పథము?
పలుగు వాని కే ల పరమా ర్థ – తత్వంబు. వి. 132

తండ్రి సొమ్మునై న, దాయాది సొమ్మైన,
పరుల సొమ్ములైన, ప్రాప్త – ధనమౌ
దయను దీనులకును దానమి చ్చిన వాడె
బహుల – పుణ్య – జనుడు; పరగ వేమ. 133

తనదు సొమ్ము జూడ, దానమియ్యగ వచ్చు,
న వని దొడ్డు గాద దె వరికైన,
నదరు బెదురు లేకన న్యుల సొమ్ముల
దానమి చ్చు వాడు దాత వేమ. 134

ధైర్య – యుతునకి తర ధనమై న నదురే మి?
దానమి చ్చున పుడె తనకు దక్కె,
నె లమి మించు పనికినె వరేమి సేయుదు
ర డుగు దప్ప తప్పు పిడుగు వేమ. 135

ద్రోహ బుద్దినైన దొంగరికమునైన,
నటలనైన సాహసముననైన,
సంపద ధికు చేత, సాధించి ధనమును,
బడుగుకి చ్చి, బాగు పడును, వేమ. 136

నరుడ టు పరమాత్మ గురుని జేరిన పుడ,
హస్తమందు మోక్షమ పుడె చూపు,
విరివి – సంపదలను విర్ర వీగిన జీవి,
పరమె రుగక యముని పాలు వేమ. 137

బిడ్డలను, సతులను, పేరైన చుట్టాల
సంపదల, తనువుల, జాల నమ్మి,
సంతసిల్లుచుం డు క్షణభంగురములన్ని
తెలియ లేర దే మి దెల్ప వేమ. 138

ఉచితవంతుడై నను ద్యోగ – పరుడైన,
సాగిపారి యున్న సమయమునను,
పరులకు పకరించి పరగ రక్షించును.★[54] వి. 139

పట్టు వస్త్రములును, పరగ భూషణములు,
కుదువలి డుటలె ల్ల కొదువపద్దు
ల నుభవింప కూడదు తడెంత వాడైన
న నుభవింప కొంత హాని వేమ. 140

మని యుండెడు జనమె ల్లను,
చని – పోయిన – వారి పుణ్య – సత్కథలెలమిన్,
వినవలె, కనవలె, మనవలె
□[55] న, నిమిషులకునై న దెలియదంత్యము వేమా. 141

పచ్చ జూచువారు, పచ్చ మెచ్చెడు వారు,
పచ్చ మీద వాంఛ పడిన వారు,
పచ్చ విడుచు వాని ప్రభువుగా జూతురు. వి. 142

ప్రస్తుతంపు వేళ పద్యంబు చదివిన,
తప్పు గలిగి యున్ననొ ప్పి యుండు,
వెలది సురత వేళ బిత్తలై యుండదా. వి. 143

బంగరు బొడగన్న, భామల బొడగన్న,
చిత్తమునను చింత సేయడే ని
వాడె పరమ – యోగి వర్ణింప జగమందు. వి. 144

పతి యొప్పిన సతియొప్పును,
పతి సతులొకటైన పరమ – పావనమందున్,
సతి పతి న్యాయమె మోక్షం
బ తులిత పరమాత్మయైక్యముగురా! వేమా. 145

ఆకాశంబున వాయువు,
మాకున దావాగ్నియ టుల, మానసమందున్,
యేకా, కారుడు, జగమున,
జోకైతను దానె వెల్గు,సుమ్మర, వేమా. 146

కండ – కావరమున కానరు మరణంబు,
తను మదమున గనడు, తత్వమిట్లు,
భోగ – వాంఛ చేత, పుణ్యంబు గానడు. వి. 147

తెలుపు మాపు జేసి, దిట్ట – తనంబున,
తెలుపు భస్మముగను తేట – పరచు
విధముకన్న పరుస వేదియు లేదురా! వి. 148

దుండగీనికొకడు, కొండీడు చెలికాడు,
బండ రాజునకును బడుచు మంత్రి,
కొండముచ్చునకును కోతియువింథౌను. వి. 149

పుట్టు దుఃఖముననను, పొరలు దుఃఖముననను,
గిట్టు దుఃఖముననను, క్రిద జనును,
మనుజ – దుఃఖము వలె మరి లేదు దుఃఖంబు. వి. 150

పెట్టినంత ఫలము పెక్కండ్రకు, పహతి
జేయకున్న దాను జెరుపకున్న,
పెండ్లి సేయున ట్టి పెద్ద ఫలంబురా. వి. 151

మేక చంకబెట్టి మెలగుచు, మందలో,
భ్రమసి తిరుగు గొల్ల పగిది గాక,
దైవమెరుగక పెర దైవతముల దల్చు. వి. 152

వెర్రి బట్టు వాని వినయంబుల ధికంబు,
చెడ్డ ముండ ముసుగు చెలగి పెట్టు,
చెడిపె ★[63]కొడుకు మిగుల జేయునా చారంబు. వి. 153

పర – ధనములకు చెయి పట్టెను మిక్కిలి,
సత్యమింత లేక జారుడ య్యె,
ద్విజుడ నుకొను దాను తేజమింతయు లేక. వి. 154

ఇమ్ము దప్పు వేళ నె మ్మెల న్నియు దప్పి,
కాల మొక్క రీతి గడుప వలయు,
విజయుడనుగు దప్పి విరటుని గొలువడా. వి. 155

మెలతన డవినుంచి, మృగము వెంటనె పోవు
రామ – చంద్రుకన్న రసికు డే డి?
చేటు కాలమునకు చెడు బుద్ధి పుట్టును. వి. 156

లంక బోవు నాడు లంకా ధి – పతి రాజ్య
మంత కీశ – సేనలా క్రమించె,
చేటు కాలమైన చెరపన ల్పుడు జాలు. వి. 157

రామ – విభుడు పుట్టి – రఘు – కులంబ లరించె;
కురు – విభుండు పుట్టి కులము జెరిచె,

యెవరి మంచి చెడ్డ లెంచి, చూచిన తేట. వి. 158

పుర హరునకు నేత పురువు ★ [65]తానేసిన,
సిరము గలు జ్ఞాన జీవమయ్యె,
నేతకేమి వచ్చె నిజ – భక్తి హేతువు. వి. 159

శుద్ధ– దృష్టి దెలిసి, శకు, నంతటి వాడు,
పట్టు లేక మనసు పార విడిచి,
కన్నుబోయి పిదప కాకి చందంబ య్యె. వి. 160

పంచా – క్షరి బీజంబుల
సంచితముగనె రుగునా తడ ఖిలజ్ఞుండై,
వంచనమె రుగక కువలయ
సంచారము సేయునతడు శంభుడు వేమా. 161

శూద్రులందు బుట్టి, శూద్రుల దూషించి,
ద్విజులమ నెడు పేరు నిజము జేసి,
మనసు నిల్పకున్న మరి శూద్రుడ ధముండు. వి. 162

నొసలు బత్తుడ య్యె, నోరు తోడేల య్యె,
మనసు భూతము వలె మలయగాను,
“శివుని గనియెన: న్న సిగ్గెట్లు గాద కో!. వి. 163

మాదిగె చెయివులను మనసులో బెట్టుక,
మాదిగెలను దెగడు మాదిగె పుడు
మంచి గుణము లేక మరి ద్విజుడెట్లగు? వి.164

కల్లలా డు కంటె కష్టంబు మరియును,
కష్టమె పుడునోలి గలిగి యుండు
ద్విజుడన నుట చూడ దిమ్మరితనమది. వి. 165

విప్ర వరులమ నుచు, వేదంబు జదువుచు,
ప్రాకృతులను జూచి పరిహసించు,
ధరణి – సురులకన్న దాసరి మతమె చ్చు, వి. 166

వేషమొ నర గట్టి వెలయు శూద్రత్వంబు
తనకులేద నుకొను ధరణి ద్విజుడు★[70]
అరిది గిట్టు వేళన డగు ద్విజత్వంబు. వి. 167

సోమ యాజిన నుచు సొంపుతో వేషంబు,
గట్టి మాంసమె ల్ల గాల్చి తినును,
ద్విజుడనే న నగన ధికమేమి తనవల్ల. వి. 168

అంతరా – త్మ గనక న ల్ప – బుద్ధుల తోడ,
మెలగెడు ద్విజులె ల్ల మేదినందు,
యముని నరకములకున రుంగనిది సాక్షి. వి. 169

కల్ల టికెకుభూతి గట్టిగా పెట్టిన
నందులోని కంపుల డగన ట్లు,
మెడను త్రాడు వ్రేసి మెరుపుతో ద్విజుడౌ నె? వి. 170

బిందు రక్తములను, బెరసి న దేహంబు,
చందమె రుగక ద్విజ – శబ్దమి డుక,
నడచినను విడుచునొ నరకంబు మృత్యువు. వి. 171

భూతి దేహమందు బూసి తేనా యనా?
నిష్ఠ శివుని యందు నిలుప వలయు,
గాక భస్మమందు గాడిదె పొర్లదా? వి. 172

ఆకులె ల్ల దిన్న మేక – పోతులకె ల్ల,
గాక పోయెన య్యె కాయ – సిద్ధి,
లోకులె ల్ల వెర్రిపోకిళ్ల బోదురు. వి. 173

బోడి – తలలు, జడలు, బూడిదె పూతలా,
భాషణా సనములు, వేషములను,
యోగి గాడు, లోన బాగు గాకుండెనా. వి. 174

వేష భాషలె రిగి కాషాయ – వస్త్రముల్,
బోడి – నెత్తి గల్గి బొరయుచుండ్రు;
తలలు బోడులైన, తలపులు బోడులా? వి. 175

కాలు సేయి వంచి, గాలి నిండగ జేర్చి,
నేల వ్రాలి కొన్ని, నిలిచి కొన్ని
యాసన ముఖ విద్యల, భ్యాస విద్యలు. వి. 176

కావి – పంచె గట్టి, కడు యోగి వలెనుండి,
వెలికి గోర్కులె ల్ల విడిచి పెట్టి,
తొడరి తిరుగు వాడు, దొంగ సన్యాస యా. వి. 177

కలి – యుగమున బుట్టి, కడతేరగా లేక,
యొడలు బడల జేసి యుగ్ర తపము,
తమరు చేసి యేమి, తత్వంబు గన లేరు. వి. 178

ఇల్లునా లు విడిచి యినుప కచ్చుల గట్టి,
వంటకంబు నీరు వాంఛలు డిగి,
వంటినున్న యంత వచ్చునా తత్వంబు? వి. 179

జీవ – లింగ పూజ సేసిన వారికి,
శిలల రూపమందు చింత యేల?
చెలగి మధువు గ్రోలి ★[77] చేదు రుచించునా? వి. 180

శివుడు గలడటంచు శిలలకు మ్రొక్కెటి,
వెర్రి జీవులార వెతల విడుడి;

జీవులందె కాక శిలల నేమున్నది? వి. 181

రాతి ప్రతిమ దెచ్చి రాజసంబున నుంచి,
పూజ సేయు నరుడు బుద్ధి మాలి,
భావమందు పరము భావించ నేరడో! వి. 182

జంగమా ఖ్య, భక్తి సంధి, వేరే లేదు;
సగుణ – భావమిదియు, శాస్త్ర – విధియు,
నిర్గుణంబు వీడు, నెరవే ది యెరుగడు. వి. 183

ఎంబెరు మతమందునె సగి మాంసముదిని,
మారు పేర్లు పెట్టి, మధువు ద్రావి,
వావి వరుస దప్పి వలికి పాలౌ దురు. వి. 184

జాతి మతము విడిచి, చని, యోగిగా మేలు,
జాతి తోనే యున్న నీతులేల>
మతము బట్టి జాతి మానకుంటకొరత? వి. 185

కట్టె పేరులో డ గట్టిచెప్పగ రాదు,
కాన రాదు లోని కలితనంబు,
జంగమై న పిదప జాతినెంచగ రాదు. వి. 186

వేద – విద్యలెల్ల వేశ్యల వంటివి,
భ్రమల బెట్టి తేటపడగని యవు,
గుప్త – విద్యయొకటి కుల – కాంత వంటిది. వి. 187

వేద – శాస్త్రములను వినవే మి గుడిచిరి,
యరిది తిరిగి చత్తురందరిండ్లు,
బ్రహ్మ మహిమ దెలసి బ్రతుకుట నిజమయా! వి. 188

వ్రతములె న్ని యైన వట్టి చిక్కులె కాని,
యాత్మ చిక్కు గానన లవి గాదు,
ఆత్మ చిక్కు బాపున తడె పో ఘన – యోగి. వి. 189

జనన – మరణములను, సంధ్య, త్రాడును లేదు,
సంధ్య త్రాడు లేదు, జననికె పుడు,
తల్లి శూద్రురాలు తానె ట్లు బాపడు. వి. 190

పెతర యన్నమ నుచు, బ్రీతితో బిలిపించి,
కాకులకును బెట్టు కర్మలార!
కాకులందునే మి ఘనులకు బెట్టుడీ. వి. 191

పిండములను జేసి పెతరుల దలపోసి,
కాకులకును బెట్టు గాడ్దెలార,
పియ్యి దినెడు కాకి పెతర యెట్లాగయా? వి. 192

నల్ల బోడి తలలు, తెల్లని గొంగళ్లు
నొ డల బూడ్దె – పూత, యొంటి – రోత!
యిట్టి వేషములును పొట్ట కోసమె సుమీ. వి.193

కంబళములు గట్టి గంతలు గజ్జెలు,
బోడి – తలలు కావి బొరయు చీర
లాత్మ – దేవ★[82] పూజ లవి సేయ నేరవు. వి. 194

మానసపు విరక్తి మసలకనాత్మలో,
బోడి తలల సొంపు పొల్పు మీర,
కడుపు కొరకు దిరుగు కష్టంపు మతి తోడ. వి. 195

పుస్తకములు, జడలు, పులితోలు, బెత్తంబు,
కక్షపాలలు, పది – లక్షలై న,
మోత చేటు గాని మోక్షంబు లేదయా. వి. 196

హృదయము పదిలంబై తే,
గుదిగొను సన్యాసమునకు కొమ్ములు గలవా?
యిది యెరుగరు చదువయ్యలు,
మది ముక్తికినాస్పదంబు మహిలో వేమా. 197

ఆసనముల బన్ని, యంగంబు బిగియించి,
యొ డలు విరుచుకొనెడు యోగమె ల్ల,
జెట్టి సాము కన్న చింతాకు తక్కువ. వి. 198

కడుపు బోరగించి, కన్నులు ముకుళించి,★[84]
బిఱ్ఱ బిగుసుకున్న బీద – యోగి,
యముని బారి గొఱె యత డే మి సేయును? వి. 199

రేచక, పూరక, కుంభక,
సూచకముల రాజ – యోగి సుస్థిర మతియై,
లో చూపు జూడనొ ల్లక,
వాచా బ్రహ్మంబు పలుక వద్దుర వేమా. 200

పడి పడి మ్రొక్కగనే టికి,
గుడి – లోపల కఠిన శిలల గుణములు చెడునా?
గుడి దేహమా త్మ దేవుడు,
చెడు – రాళ్లకు వట్టి పూజ సేతురు వేమా! 201

పలుగు రాళ్ల దెచ్చి, పరగ గుడుల గట్టి,
చెలగి శిలల సేవ జేయనే ల?
శిలల సేవ జేయ, ఫలమేమి గల్గురా? వి. 202

ఉపవసములను న్ననూ ర – పందై పుట్టు;
తపసియై దరిద్రతను వహించు,
శిలకు మ్రొక్కన గును జీవమ డుగు బొమ్మ. వి. 203

ఇహము విడిచి ఫలములింపుగ గలవ ని,
మహిని బల్కు వారి మతము కల్ల,
ఇహము లోన బరమునె సగుట గానరో. వి. 204

వ్రాత వెంటగాని, వరమీ డు దైవంబు,
సేత కొలది గాని, వ్రాత గాదు,
వ్రాతక జుడు కర్త సేతకు దా కర్త. వి. 205

దోసకారియైన, దూసరికాడై న,
పగతుడై న, వేద – బాహ్యుడై న,
వట్టి లేని పేద వానికీ దగునీవి,
ధనికునకు నొ సంగ దగదు వేమ. 206

కంటి కంటిమ నుచు, కర్మాధికారంబు,
వెంట బట్టి చెడును, వెర్రి జనుడు,
బట్ట బయిట ముక్తి బాటించి చూడరో! వి. 207

తాను విమలుడైన, తన గుణమంతయు,
శివునికీని గురువు, చెడుగు గురువు,
గుడ్డి గుర్రమెక్కి, గుడి దిర్గినట్లౌను. వి. 208

జార – పురుషు మీద, సద్భక్తి సలుపుచు,
పతికిని చ్చకంబు, బడయు భంగి,
పరము కొరకు యోగి, పాటించు దేహంబు. వి. 209

తనువు లోన జీవ – తత్వమెరుంగక,
వేరె కలద టంచు వెదుక నేల,
భానుడుండ, దివ్వె బట్టి వెదుక రీతి. వి. 210

చదువులందు లేదు; శాస్త్రంబులను లేదు;
వాదములను, దైవ – భేదములను,
బయిటనున్న ముక్తి, బాటించ లేరయా. వి. 211

చచ్చు వారిని గని, చావు నిశ్చయమని,
తత్వమె ల్లనాత్మ దలచి తెలివి,
నదరు, బెదరు, లేక, నడరిన ముక్తుడు. వి. 212

బొమ్మలా ట వాడు, బొమ్మలనా డించు,
భువిని జనులు చూడ పొలుపు మీర,
తాను మరగియుండి, దైవమా డించురా. వి . 213

పర – యువతి రతంబు, పాటించి కోరితే;
కోటి పూజలె ల్ల, కొల్ల బోవు,
సెగకు పొంత వెన్న, చెడదె తాపము చేత. వి. 214

తప్పు రూపు గట్టి, ధరలోన దిరిగెడు,

సేతలెల్ల మిత్తి జేరు విధము,
కడుపు నిండనింత, కష్టంబులేలరా. వి. 215

వాక్కు శుద్ధి లేని వాడు, చండాలుండు,
ప్రేమ శుద్ధి లేక, పెట్టుటెట్లు,
నొసలు భక్తుడైన, నోరు తోడేల యా. వి. 216

పరగ బొమ్మ – గుడ్డు★[87] బరికించి చూచిన,
కులముల న్ని యందు గూడ బుట్టె,
నందరొ కట గలయన న్న దమ్ములె కదా? వి. 217

కూడదే మి జేసె, కులమేమి చేసెను,
భూమి యేమి జేసె, బొందిక ట్టె,
నరుడు బడెడు పాట్లు, నగు బాట్లు చూడగా. వి. 218

కానలేరు గాని, కలి – యుగంబుననున్న,
మనుజులందరికిని, మానమొ కటి,
దాష్టికులగు వారు, తమవలె జూడక,
పరుల బోవనా డుదురు ర వేమ. 219

జాతులందునెట్టి జాతి ముఖ్యము చూడ,
యెరుక లేక దిరుగనేమి గలదు,
యెరుక గలుగు మనుజుడే జాతి గలవాడు. వి. 220

చావు వచ్చినపుడు, సన్యసించేదె ట్లు,
కడకు మొదటి కులము జెడిన యట్లు,
పాపమొ కటి గలదు, ఫలమేమి లేద యా! వి. 221

ఊరులు, పల్లెలు, మానుక,
వారక యడవిం జరించి, వాడ (రుదంచున్,★[90])
వేరులు, గూరలు, మెసవెడు,
వీరడికె□[91] ట మోక్ష – పదవి? వినరా వేమా. 222

శూద్రుల నుచు భువిని, శూద్రుల బోనాడు
మాలకన్న చెడుగు మహిని లేడు,
నరకమునకునే గు నష్టమై న వెనుక. వి. 223

పూజకన్న నెంచ, బుద్ధి నిదానంబు,
మాటకన్న నెంచ మనసు దృఢము;
కులముకన్న మిగుల గుణమె ప్రధానంబు. వి. 224

కులము హెచ్చు తగ్గు, కొదవలు పని లేదు,
సాను జాతమ య్యె, సకల కులము,
హెచ్చు తగ్గుమాట లెట్లెరుంగగ వచ్చు? వి. 225

గ్రామము, భూములు, మానుక,

ప్రేమయు దయ యింత లేక, భీకర – మతులై,
భామల, సుతులను, వదలుక,
బాముల బడనే ల, యడవి పట్టున, వేమా. 226

మాలవానినేల, మహి మీద నిందింప
నొడల రక్త మాంసమొకటి గాదె?
వాని లోన మెలగు వాని కులంబేది? వి. 227

మాల – వానినంటి, మరి నీళ్ల మునిగేరు,
మనుజ – కర్మ ★[92] చేత మాలడ య్యె,
నేల దెలియలేరొ యీ నర – పశువులు. వి. 228

మాదిగె యన వద్దు, మరి గుణ మొనరిన,
మాదిగని వసిష్ఠు, మగువ దేడె, □[93]
మాదిగె గుణమున్న మరి ద్విజుడ గునయా? వి. 229

శిలను ప్రతిమ జేసి చీకటింటను బెట్టి,
మ్రొక్క వలదు, వెఱ్రి మూఢులార!
యుల్లమందు బ్రహ్మ యుండుట దెలియరు. వి. 230

మాలవాడ యినను మరియాత్మ మీదను,
మనసు నిల్పెనే ని మాల గాడు
మనసు నిల్పకు న్న, మహి మీద మాలడు. వి. 231

తాత గన్న తల్లి, తమ తండ్రి గను తల్లి,
తన్ను గన్న తల్లి, తల్లి తల్లి,★[94]
తల్లి శూద్రురాలు, తానె,ట్లు బాపడో. వి. 232

తాత జనించె కన్యకకు,
తండ్రులు తామును కుండ గోళకుల్
మాత పరానుకూలి, (మరి
మక్కువ) ద్రౌపది భర్తలే వురున్,
నీతుల జెప్ప, పాండవుల
నీమములి ట్టివి,? యంచునెన్నుచున్,
భూతలమందు మిక్కిలిగ
బూమెల జేసిరి! వెఱ్రి వేమనా. 233

తనదు తల్లి లంజె, తన యాలు మాదిగె,
శ్రీ పతికి గురువు వసిష్ఠుడ రయ
తపము చేత ద్విజుడు! తర్కింప కులమెట్లు? వి. 234

జాతి వేరు లేక, జన్మ – క్రమంబున,
నెమ్మదిని నభవుని, నిల్పెనేని,
యఖిల జనులకె ల్లనా తడు ఘనుండయా. వి. 235

ధర గిరులు జలధుల న్నియు,

పరికింపగ ప్రళయమునను, భస్మా – కృతులౌ
సురలును మునులును జనగా,
నెర యోధలునుండ గలరె నేర్పున వేమా? 236

ఉర్వి వారికెల్లనొక్కకంచము బెట్టి,
పొత్తు గుడిపి కులము, పొలియ జేసి,
తలను చెయ్యి బెట్టి, తగ నమ్మ జెప్పరా? వి. 237

గట్టురాళ్ల దెచ్చి, కాళ్ల చేతుల ద్రొక్కి,
కాసె – యులుల చేత, గాసి జేసి,
మొరప – రాళ్ల కెరగు, మొప్పెలనేమందు! వి. 238

తోలు – కడుపులోన, దొడ్డ వాడుండగ,
రాతి గుళ్లలోన, రాశి బోయ,
రాళ్లు దేవుడైన, రాసులు మింగవా? వి. 239

రాతి బసవని గని, రంగుగా మ్రొక్కుచు,
గునుక ★[99] బసవని గని, గ్రుద్దుచుండ్రు;
బసవ భక్తులెల్ల పాపులు తలపోయ. □[100] వి. 240

మన్ను మెత్తి కరిగి, మరి రూపు గావించి,
గుంట నిండ బూడ్చి, గురుతు నిల్పి,
మనుజులె ల్ల గూడి, మరి దేవుడందురు. వి. 241

మంచి శకునముల ని, యెంచి పెండిలి యాడ,
వారలొ కరు లేరు, వసుధలోన; □[101]
జనుల కర్మములను, శకునముల్ నిల్పునా? వి. 242

గూబ యెక్కినట్టి, గురము పాడుగ బెట్టి,
వెళ్లి పోదురంత వెర్రి వారు
గూబ యేమి చేసె, గురమే మి చేయును? వి. 243

విష – సహితులు నరులు, విష – ధరులె న్నగ,
వృషభ వృషణములను, విరియ గొట్ట,
నఘము వచ్చు కడకునా యువు కొదువగు. వి. 244

వేము పాలు బోసి, వెయ్యేండ్లు పెంచిన,
చేదు విడిచి తీపి, జెందన టుల
నోగు గుణము విడిచి, యుచితజ్ఞుడ గునె ట్లు? వి. 245

వాడ వదినెకేల, వాని వర్తనములు?
చాడి గానికే ల, జాడ బుద్ధి?
మూఢ మతులకే ల, ముదముతో జ్ఞానంబు. వి. 246

నేరనన్న వాడు, నెర జాణ మహిలోన,
నేర్తునన్న వాడు, వార్త – కాడు;

యూరకున్న వాడె యుత్తమో త్తముడెందు. వి. 247

దూలా లు టెంకినుండిన,
వాలాయము చేటు వచ్చు, వసుమతి లోనన్,
లోలాక్షి విడిచి పెట్టిన,
మేలిమి గా బ్రతుక వచ్చు, మేదిని వేమా. 248

మానినీ మనోజ – మందిరానందైక
లోలుడొ ల్లడూ ర్ధ్వ లోక సుఖము
మాల వాడ కుక్క,మరియున్న మెరుగునా. వి. 249

తొత్తు తొత్తె కాని, దొర – సాని గాబోదు
హత్తదె పుడు, దానికై న గుణము,
మిత్తికూళ్ల దొంగ,మేలె ర్గ నేర్చునా. వి. 250

నాడెమైన చెడిపె, ★[102] నయమె రిగి మెలంగు;
విటుని కుస్తరించు, వివరమె, రుగు;
బానిశై న తొత్తు, పాటించ రాదయా.వి. 251

పందన ధికు జేసి, బవరంబునకు బంప,
పారి – పోవు కార్య భంగమ వును
పారు వాడు బంటు పనికి రాడెందును. వి. 252

తిరుమలకును బోవ, తురక దాసరి గాడు.
కాశి బోవ, లంజె గరిత గాదు,
కుక్క సింహమగునె, గోదావరికి బోవ. వి. 253

కులుకు గుబ్బ జూపి, గొబ్బున గరగించి,
చేతి కాసు లెల్ల, చేర దీయు
న తను చేతి కత్తుల మరంగ కాంతలు. వి. 254

అనుకూల్యము గల యంగన గలిగిన,
సతికి పతికి పరమ – సౌఖ్యమ మరు,
ప్రాతికూల్యయైన, పరిహరింప సుఖంబు. వి. 255

గొప్ప పిరుదు గన్న, ★[104]కుచ – కుంభముల గన్న,
చెప్ప రాని చోట చేవ □[105] గన్న
ముప్పిరి – గొనునయ్య మొనసిన మోహంబు. □[106] వి. 256

"కాశి! కాశి!" యనుచు, కడు వేడ్కతో బోదు
రందు గలుగు దేవుడిందు లేడె?
యిందునందు గలడు, హృదయంబు లెస్సై న. వి. 257

మతము దారి మరచు, మధురాధరము జూచి,
మగువ రూపు జూచి, మనసు మరచు,
యోని జూచి, సర్వ యోగంబు మరచు, రా. వి. 258

నీళ్ల మునుగనే ల? నిధుల మెట్టగనే ల?
మొనసి వేల్పులకును మ్రొక్క నేల?
కపట – కల్మషములు కడుపులోనుండగా. వి. 259

కూడు చీర బాసి, గుళ్ల పంచల బడు
నట్లు వ్రాసె బ్రహ్మ యతుల నుదుట,
తోయజా – క్షి జేర, దోషంబులంటునా? వి. 260

కుంటి కుక్కకేల, కుందేటి పరువులు?
పిరికి బంటు కేల, బిరుదు గొడుగు?
ముసలి ముండకేల, ముసి ముసి నగువులు? వి. 261

ఎంత భూమి దిరిగి, యే పాటు బడుచున్న
నంటనీ కప్రాప్తి వెంట దిరుగు;
భూమి క్రొత్తయైన, భోక్తలు క్రొత్తలా? వి. 262

పరగ జలకమా డి, పట్టె నామము దీర్చి,
నీరు – కావి పంచె, నెరయ గట్టి,
వార – కాంత జూచి, వ్రతమెల్ల మరుచు రా. వి. 263

మనసు నిల్ప లేని మాయ – విరక్తులు,
మనసు పడుదురొక్క మగువ మీద
యిట్టి వ్యర్థ జన్మమీ బ్రతుకే టికి? వి. 264

తొడల మెరుపు జూచి, తోరంపు కుచములు, ★[108]
వార కొప్పు గలుగు వనిత జూచి, □[109]
విటుడు నిలుచు నెట్లు విరహాగ్ని జొరకును? వి. 265

కాశి నీళ్లు మోసి, కాళ్లు మొగము వాచి,
యెందు సుఖము లేక నెండి యెండి,
చచ్చి, వెనుక ముక్తి, సాధింప గలర కో? వి. 266

దేశ దేశములను, గాసిలి, తిరుగంగ
నాత్మ యందు ధ్యానమంటుకొనునె?
కాసులకును దిరుగ, కలుగునా మోక్షంబు? వి. 267

కచ్చమీది యాస, కనకంబు పై యాస
లేని వాడు, పుడమి లేని వాడు;
గలిగెనే ని, యతడు గానంగ రాడయా. వి. 268

వలపు దీరెనేని, వనజాక్షి యధరంబు
ములక – పంటి గిజరు ముష్టి రసము,
చింత లేని వేళ, జీవ – సమానమో★[110] వి. 269

చదువులెల్ల జదివి, సర్వజ్ఞుడై యుండి,★[112]
బ్రహ్మ విద్యలె ల్ల, పదట గలిపి,

యిరుకు యోనిజూచి, పరమయోగము మాను. □[113] వి. 270

తాను నిలుచు చోట, దైవము లేద ని,
పామర జనుడు తిరుపతుల దిగిరి,
జోము వీడి చేతి సొమ్మె ల్ల బో - జేసి,
చెడి గృహంబు తాను జేరు వేమ. 271

కాశి, మధుర, కాంచి, గయ, ప్రయాగయు, సేతు
వాస తోడ వీటినాత్మజూచి,
వాసనను దెలియడు, వట్టి వెట్టి విధంబు. వి. 272

చదువు జదువనే ల, సన్యాసి గానే ల,
షణ్మతముల జిక్కి చావనేల;
యతని భజన జేసి, యాత్మలో దెలియుడీ. వి. 273

మనము లోన బుట్టు, మరి కోర్కుల న్నియు;
కోర్కులందు ముక్తి కుదురు పడదు;
మనము బ్రహ్మమనుచు, మదినె రుంగగ లేరు. వి. 274

చదువుల న్ని జదివి, చాల వివేకింప,
కపటికె న్ననేల, కలుగు ముక్తి?
దాలి - గుంట కుక్క దలచిన చందము. వి . 275

తరుచు చదువు చదువ, తర్క వాదమె కాని,
దివ్య - జ్ఞానమునకు తేట పడదు;
పసిరి★[116] కాయ పురుగు పగిదిని చెడిపోవు. వి. 276

అవును వేమన్న జెప్పిన యాత్మ బుద్ధి
దెలియ లేన ట్టి యజ్ఞాని దేబెలకును
తలకు బాసిన వెంట్రుక వలెను జూడ
భుక్తి ముక్తులు హీనమై పోవు వేమ. 277

ఇట్టి సాధు - విద్య యెంత లేద ని చూచి,
గాధ - విద్య నేర్చి కాన లేక,
సాధు సజ్జనముల సాంగత్యమె రుగక,
బాధ పడుదురు తుద, పరులు వేమ. 278

ఇదియు పరమ టంచుని తర - చింతల విడి,
మనసు జెదర నీక, మట్టు పెట్టి,
కొదువ లేక నిలువ, కోర్కులు ఫలియించు,
మనసు లోననుండు మహిమ వేమ. 279

తృతీయ భాగము, సర్వము సంపూర్ణము.

# BOOK III.

1. In this iron age †[2] has Vemana by his celebrity rendered the farmer–tribe honourable ; striving to attain to the Supreme Good, he has dealt forth to all men. every truth he knew.

2. Incessantly ‡[3] did Vemana speak in our ears, saying, "Evident and manifest is the deity; be wise, attain it, and be for ever happy!"

3. He who duly restrains his heart, and directs it to the Lord of all, is the noblest of his tribe ; unless he so direct it, how can he attain to happiness? ★[4]

4. He that has wisdom, shall live for ever; even in the final destruction his soul shall not perish ; at the time of that destruction he shall be united to the Great Spirit.

5. He who is a Teacher will instruct others regarding God ; †[5] he will plainly reveal the celestial abode ; he looks well to his pupil, and dissipates the darkness of his ignorance.

6. In this world riches form the chief object; on wealth does the due performance of every duty depend ; virtue is the origin of every blessing; and final beatitude depends on the conduct of our own hearts.

7. If thy heart become calm as the breezeless firmament, and the unruffled waveless deep, changeless and unfluctuating——this is denominated freedom !

8. We continually pour water over our bodies, and wash, feed? and dress them; how many cares we suffer for the perishable body !

9. Fortune–telling, possession by a demon, dreams of sleep, idle wishes, and pleasing auguries, with divinations of all sorts, ★ [7] turn out true or false, as it may happen, who can rely on them?

10. If thou say of the divinity that he exists not, he is no more accessible; if thou say he is not, then with regard to thee he is of no avail; if thou call him thy helper, he will surely aid thee. † [8]

11. If thou stay thy mind firmly on the deity, beatitude shall be thine, shall be thine ! if thy heart swerve–even in the least ‡ [9] from him, never shall heaven be thy lot.

13. Avarice & lust are sufficient to ruin any dominion; all that we hare devised shall fail and perish; the thoughts of men are on★ way, and the providence of God is another.

14. He who collects grain, precious as gems in a famine, dresses it, and liberally distributes that excellent food, is no less than a beneficent deity.

15. As surely as figures added to figures form a total, so surely shall liberality and beneficence lead to wealth.

16. He whose digestion is weak throws away food as unprofitable; and equally useless are presents made to the rich'.

17. Why should a man grieve because he lacks the wealth which he sees heaped up; in the houses of others? In his former birth he died without attempting to perform any charitable act, and now reaps the fruit of that life. :;

18. To give food to the hungry is as meritorious as offering it in sacrifice; so great is the charity of relieving the poor.

19. Those who have and bestow not, (O ye poor!) shall in their next birth not receive even alms. Know and understand this; it is evident to all men ; say not that you are deluded.★ [12]

20. If a mendicant bestows as alms any part of what he has received in charity, this renders his begging not disgraceful, but honourable.

21. The alms that are bestowed without being asked, shall unsought return to you; whatever we give, being asked, so much shall return on our asking ; and he who bestows nothing shall receive nothing.

22. If you consider your possessions as your own, fools alone will agree with you. That alone is yours, which you have bestowed on others 5 the rest is not at your disposal. ★ [13]

23. If thou consume it not thyself, nor bestow it in charity, but hoard up thy wealth for thy sons, and then die without pointing out where it is buried, all thy riches shall fall to the lot of strangers!

24. If you have buried your wealth, what good can you or your son derive from it? you merely suffer anxiety regarding it: a luckless wretch can never have any real enjoyment.

25. If an unlucky fool should even find the philosopher's stone, it would never remain in his hands, but vanish; it would melt away like the hailstones that come with rain.

26.If one whose destiny is good be born even of a luckless father, he

will attain to wealth, and by heedfully benefiting others, shall become mighty.

27. Whatever pain we may suffer in this life, let us be careful to escape from the pains of hell; injure not others, O men, and live for ever!

28. He who without considering his own means, makes oral promises, and deludes you, saying Here it is, or There, take it, ★[14] and after fixing a period for payment says, I will pay you to-morrow—he shall suddenly perish. ,

29. Beneficence to others shall cover thy sins; it shall be a stay to thee; it is a means+ of attaining the world above; it forms a refuge for thee.

30. The beggar naturally seeks for the substance of the wealthy; and that which is bestowed on no mendicant shall perish: and those who are ready to perish shall enjoy that perishing wealth.

31. He who values himself on his wealth and bestows none on others; revelling in riches, shall, in the end, perish and never see good.

32. when a woman has by her virtues acquired lasting celebrity, and. men remember her excellence—how can we too highly esteem her devotion to her husband?

33. He who meditates opposition to virtuous' acts, becomes an evil doer, and shall perish from the way: and he who thinks upon the spouse of his preceptor, shall utterly perish.

34. Those utterly worthless wretches who, when they winnow grain give away the dregs and scum ★[15] as charity—shall in their next transmigration be born earthworms.

35. He who has ceased from envy, lust, and selfishness, who is not agitated by influence of any passion, who is benevolent to others and remains in the faith to the Great Spirit—he is the perfect man.

36 Donation, alms, kindness, truth, wisdom, humility, valour, resolution, liberality: these virtues, if they fall to the share of a prince, constitute the quality denominated royal. ★[16]

37. He becomes fat, and wallows in the frauds of his evil disposition, and empty slander of others: when a man arrives at the gate off hell, be he who he may, ho will suffer the retribution of this. †[17]

38. Those benefactors of mankind, who regard the sick patient,shall attain all enjoyment and wealth: these shall not be affected by, the side of their former births, shall live before God, resounding†[19] his praise.

39. Wisdom is the teacher: the human heart is absolute ignorance; but when we fall into a giddy state of fluctuation between these two principles— until that giddiness is dissipated, neither of these can distinguished. ★

40. From his birth upwards let a man constantly beware of sin; let him not become degraded to a brute; but grow old in holiness and attains to bliss.

41. He whose form is universal; who is eternal; who himself witnesses all that passes in every heart, who exists immutably throughout the universe, and is free from all shadow of darkness— this being is called God.

42. No man in the world considers truly who he is: alas, he cannot know his whole nature! how shall man learn to know himself.

43. If a man attain wisdom, his heart will not alter; if he know the deity, Wisdom shall be joined to him; when the sun is seen how shall darkness remain?

44. The man that has attained perfection draws no distinctions between day and night, the mind and universal nature, or himself and another man. ★[20]

45. Neither in earth nor metal, wood or stone, painted walls, or images, does that Great Spirit reside so as to be perceived.

46. He alone among the sons of men merits the title of "saint" (yogi †[21]) who knows the deity that dwells in his heart; know thyself and thou shalt become the deity.

47. Ignorant of the greatness of Him who dwells in a word,‡[22] and heedless of our words, we are snared in our lusts. He who can truly comprehend this word is the real saint.

48. That which is cast and sown is called seed; by being sown it becomes a tree; and by the gradual acquisition of wisdom, a man becomes part of the deity.

49. If they see a man of property, women will lay their very vests for

his feet to walk on; but if they meet one who has lost his possessions, they hold him no better than a walking corpse.

50. If eaten out of due time even food turns to poison; if we even see it with the eye we loath it; whatever you eat with disgust is fatal as venom.

51. In its due season, food is refreshing as ambrosia, and appears agreeable to the eye; but if it disagrees with us it is poison.

52. Those who will bestow nothing in charity, who consume not their riches but pine for more, shall perish without enjoying any comfort.

53. At the death of his son–in–law a man grieves in soul; at his son's death he is plunged in sorrow; but when a good man dies the whole world grieves as though on the point of perishing.

54. After learning all other branches of wisdom men remain ignorant that they are to die and be reproduced: alas they perish without knowing any thing of impending destruction.

55. They possess no foresight, before evil actually touches them; until they fall, they know not that they are slipping: these are subjects for punishment, not for mercy: how unwise are all the men of the earth!

56. Even the poison–nut, the bitter margosa, and the rest, are useful as drugs; but the unfeeling vile wretch is utterly unprofitable.

57. Where the king is an ape, his ministers are mere swine; where the general is a chicken, his troops are mere cattle; his elephants and horses arc no better than mice and cats set in array.

58. If you abuse a man he will cuff you ; if you thump him he will thrash you; and next follows murder ;★[24] anger is the greatest of sins, it leads to manslaying.

59. Through anger we suffer degradation; wrath leads to grief; repress anger and all thy wishes shall be attained.

60. By means of anger does hell become our lot; through anger is every good quality diminished; by anger is life shortened.

61. A man of delicacy will speak in conformity to what the king says ; on no occasion will he be puffed up with pride: should he exalt himself he is pernicious as a demon, and shall gain nothing, either more or less,

62. He who retains men of prudence and virtue in his service; and acts so as to gain the good will of men; and is beneficent even to his enemies, is the well grounded aspirant after beatitude.

63. Poverty makes a man's relations his foes; by poverty we fail of attaining heaven ; and through want we lose credit with the lender.

64. If you say "I know how to conduct myself," this will lead to ignorance: if you say " I am humble," this is no humility. If you say "I can manage the matter" you will through pride fail of it.

65. When a man falls into the fierce flame of poverty, he himself perishes and ruins every one near him; poverty indeed is looked upon as absolutely a sin!

66. The strength of the farmer constitutes the power of the Carnam;★[25] and the might of the Carnam increases that of the farmer: all that the Carnam enjoys originates in the farmer.

67. So these two men are the doers of all that is effected in the village: if both of them continue watchful, they are powerful as a two-headed eagle ; †[26] inseparable, they shall prosper.

68. When a man has attained power and dominion, if he does not succour the poor and ruined, of what profit is his influence or his existence?

69. He who allows himself to be plundered is at once called a great benefactor; but those that plunder him are offenders; he who protects others is the best of men; but he who forfeits his aid is no better than a brute.

70. He who imagines he has yet a long life before him, the fool who, while living knows not himself, when he perishes, shall suddenly feel the punishments incurred in his previous transmigrations.

71. He who becomes converted into the first of all beings, who duly weighs the characteristic properties, and receives light from the deity like the reflection of the sun in water——after this mortals vessel breaks, shall be reunited to the universal deity.

72. Young men trample on the conduct they formerly practised, and adopt new manners. They bid their mother begone, they afflict her, and give their wealth to strange women.

73. If he depart from the rules of kith and kin, of rule and custom, he

shall suffer misery, it shall not depart from him; and should he at first elude it, it will befall him in decrepit old age.

74. To sport with fire, or with a a light man, with your neighbour's wife, or with a fallen wretch – all tends to death.

75. Those who restrain their hearts, and know the great secret, shall effectually behold the abode of bliss; shall not he who plants a tree, reap its fruit.

76. To know one's self is the chief object; [30] 1s there any other who can explain this to us? If we know not ourselves, none can teach us.

77. The good are rarely found ; the wicked are as numerous as you will; as gold is more rare than dust.

78. If you learn to speak acceptably , and to melt the heart of your protector, and address him so as to gain his goodwill, you will succeed; but will empty words obtain you any good?

79. Some animals are born from eggs; all reptiles are produced from spawn ;†[32] and some living beings originate in sweat.

80. Food in excess causes death, and too great abstinence endangers life ; food, then, is the origin of life and death.

81. Till his lusts are quelled, no man can be freed from earthly ties: until he is thus freed he is no hermit ‡[33] unless thou become an ascetic, thy lusts shall not be destroyed.

82. The king that wishes to slay you will cherish you liberally; he shows kindness to those enemies he hopes to destroy: like a snake that lies in wait will he conceal his designs.

83. As the corrupt parts in a sugar–cane must be removed before it can be eaten, so the traitor must be removed from a palace before other can be at ease.

84. When he is in poverty he reproaches Providence: when he has wealth, what does he care about the deity; patience is the proper means of uniting the soul to God.

85. Let a man study astrology as much as he will, his fate is known to God alone.

86. They who know themselves know the Divinity; if they know not

thee, they shall never stand ; if they know not the true nature of this delusive life, they shall turn to dust.

87. When men see him who is of heavenly mind, they imagine him to be like themselves, his hidden nature being imperceptible. If thus snared in delusions, how can you learn the secret.★[36]

88. He who knows the abode where Thou dwellest, will walk in no earthly path; his foot shall not stumble, and soon shall he attain.

89. While Thou remainest eternal, nothing else shall abide; that which seems to last is fleeting as the mirage; Thou alone art real, all else is delusion.

90. He who is not originally marked with the seal of wisdom, and remains ignorant of its nature, becomes a fool. It is a jest to suppose that he will in middle life (between birth and death) attain to it.

91. Sweet as the cuckoo warbling in a garden are the charming words of the wise; but the words of sinners are vile as the cawing of a crow.

92. When even a lion is emaciated, even a starved dog can torment him; when we are powerless all our undertakings are vain.

93. Fickle fools imagine themselves wise, void of understanding they know not themselves; they are bewildered as in a thick forest.

94. What does a heredsman know of vice and virtue? The perfect sage alone can discriminate them. How can metals be welded unless we know their nature?

95. He who studies the sayings of the ancient, but fails when he tries to practise according to them, is like a fox that streaks itself in empty imitation of a tiger.

96. What has he, who is united to wisdom, to do with incongruous friendship? What has he, who speaks to the purpose, to do with circumvention? What has a hypocrite to do with faithfulness to a teacher or a deity?

97. By hearing of her he desires to see her; if he sees her he wishes to possess the maiden; by seeing her he becomes agitated with love: surely strong love is great misery !

98. He who learns to-day, to-morrow, or the next day to restrain his

heart is the best of men; Siva is the lord and master, why should ye sorrow?

99. Let us forget every sinful connection; let us forget every contention and the faults of others; but never let us forget the good done to us.

100. What did he bring with him into the world when he was born? and what can he carry with him when he dies? where shall he go and where will his wealth go?

101. The demigods themselves★[39] were not free from the foulness of the belly, and spittle in the mouth; but if thou know the truth, it shall render thee victorious.

102. He who has cut off his lusts, and quenched their fire, who has bound his loins, crushed his anger, and given up every desire——this is the only true hermit.

103. Why argue about the worth of what is worth-less? why honour him who is devoid of sense? of what use is a formula Ordained by a fool?

104. Those misers who starve themselves and place a dragon's crest as a guard over their treasures ‡ [42] and bury them in the earth; after they die and are burnt shall fall into the hand of Pluto.

105. He who does not resolve to quit his mortal dwelling without a murmur, and to think on the deity when life is departing; how should he who at that time is agitated with uncertainty, attain to heaven ?

